Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 03.07.2015, శుక్రవారం సంపుటి : 35 సంచిక : 05 పేజీలు : 12, వెల : ₹ 5


ISO 9001-2008
Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
CARE SUPER SPECIALITY DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For
State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

## ఆంధ్రాకు...

# నాయకుడు కావాలి








- బాబు, జగన్‌లను నమ్ముకుంటే ఆంధ్రా అధోగతే
- హైదరాబాద్‌లో ఆస్తులున్న నాయకులతో లాభం లేదు
- ఆంధ్రాలోనూ డిఎంకె, శివసేన, టిఆర్ఎస్ వంటి పార్టీలు రావాలి

**మొదట నా దేశం... ఆ తర్వాతే నేను... భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నినాదమిది. ఒక్క అంబేద్కరే కాదు ఈ దేశంలో ప్రతిపౌరుడికి అదే ప్రాథమిక సిద్ధాంతం కావాలి. ఈ దేశంలో కులాలు, మతాలు ఎన్నున్నా, భాషలు, రాష్ట్రాలు ఎన్ని వున్నా మొదట నాకు నా దేశమే ముఖ్యం అని ప్రతి ఒక్కరిలో కలిగే భావమే ఈ దేశాన్ని శక్తివంతంగా ఉంచగలుగుతుంది.**

ప్రజలంతా జాతీయ భావానికే మొదట ప్రాధాన్యతనివ్వాలి. అదే సమయంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ పరిపాలకులు తమకు బాధ్యతలు అప్పగించిన ప్రాంతాలకు పరిపూర్ణ న్యాయం చేయగలగాలి. ఒక సర్పంచ్ తన గ్రామాన్ని వదిలి జిల్లా అభివృద్ధి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అతను సర్పంచ్‌గా వున్న తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే చాలు. అలాగే ప్రధాని దేశం మొత్తం గురించి ఆలోచించాలే గాని, ఒక రాష్ట్రం, ఒక ప్రాంతంపై ప్రత్యేకశ్రద్ధ చూపకూడదు.

నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి. గత ఏడాది కాంగ్రెస్ వాళ్లు అత్యంత కిరాతకంగా ఆంధ్రప్రదేశ్‌ను చీల్చి తెలంగాణను

(మిగతా 11వ పేజీలో)



కొందరు రాజకీయాలలోకి ఎందుకు వస్తారో, రాజకీయాల గురించి ఎందుకు మాట్లాడతారో అర్థమే కాదు. ఈ కోవలోకే వస్తాడు పవర్‌స్టార్ పవన్ కల్యాణ్. ఆయన తిక్క, ఆయన లెక్క అర్థంకాక జనం బుర్ర గోక్కుంటున్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానంటాడు. అన్యాయం జరిగి అంతా అయిపోయాక స్పందిస్తాడు. కాని ఆ స్పందనలో మర్మమేంటో ఎవరికీ అర్థం కాదు.

2014ఎన్నికల్లో ఆయన రాజకీయాల వైపు వచ్చాడు. జనసేన పార్టీని పెట్టాడు. కాని ఎక్కడా పోటీ చేయనిదానికి పార్టీని ఎందుకు పెట్టాడో అప్పుడు తలపండిన రాజకీయ మేధావులకే అర్థం కాలేదు. ఆ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో

(మిగతా 11వ పేజీలో)

# ఈ తిక్కకు లెక్కేంటి?

## సమయానికి స్పందించకపోవడమేనా పవనిజం?



## కే(సు)సీఆర్

# నీరుగారినట్లేనా?

- రేవంత్‌కు బెయిల్‌తో కథ అడ్డం తిరిగిందా?

***'ఓటు-నోటు' కేసు నిలబడుతుందా? నీరుగారి పోతుందా? ఇప్పుడిదే పెద్దప్రశ్న. దాదాపు నెలరోజుల పాటు ఈ సంఘటనే మీడియాకు పెద్ద మేతయ్యింది. ఇంతటి ఉత్కంఠ రేపిన ఈ కేసులో దోషి ఎవరు? నిర్దోషి ఎవరో తేలుతుందా? లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.***

ఈ కేసులో ప్రధాన నిందితులుగా వున్న తెలుగుదేశం ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. వెయ్యి, రెండు వేలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు దొరికిన చిన్న సన్న ఉద్యోగులకే అంత తొందరగా బెయిల్ రాదు. మరి 5కోట్లు డీల్, 50లక్షలతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.

కేంద్రం జోక్యం చేసుకుంటేనో, కేసీఆర్ రాజీపడితేనో మాత్రమే ఈ కేసు నీరుగారిపోయే అవకాశముంది. ఓటు-నోటు కేసులో మేం జోక్యం చేసుకోబోమని కేంద్ర పెద్దలు చెప్పారు. అదే సమయంలో బీజేపీ అగ్రనేతల నుండి నీకేమీ కాదని చంద్రబాబుకు అభయం లభించినట్లు సమాచారం. ఇంకోపక్క ఫోన్ ట్యాపింగ్ వివాదం నడుస్తోంది. తనతో పాటు తమ మంత్రుల ఫోన్‌లను కూడా తెలంగాణ ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని చంద్రబాబు

(మిగతా 11వ పేజీలో)



# దుగరాజపట్నానికి పోర్టు గ్యారంటీ

నెల్లూరుజిల్లా వాకాడు మండలం దుగరాజపట్నానికి పోర్టు రావడం గ్యారంటీ అని తిరుపతి పార్లమెంటు సభ్యులు వరప్రసాద్‌రావు వ్యాఖ్యానించారు. ఆదివారం మల్లాం గ్రామంలో ఆయన మాట్లాడుతూ పోర్టు నిర్మాణం కోసం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. పోర్టు నిర్మాణానికి శ్రీహరికోట షార్ అధికారుల అభ్యంతరాలు తొలిగిపోయాయన్నారు. తీరప్రాంతం కావడంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. దుగరాజపట్నం నుంచి చెన్నైకు రోడ్డు మార్గం తక్కువ దూరం కావడం పోర్టు రావడానికి అనుకూలమన్నారు. పోర్టు వస్తే కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల ప్రజలకు మౌలిక సదుపాయాలు సమకూరుతాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పోర్టు నిర్మాణానికి అనుమతులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి చెన్నారెడ్డి బాబురెడ్డి, వాకాటి వేణురెడ్డి, లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దువ్వూరు గోపాల్‌రెడ్డి, మల్లాం ప్రకాష్‌రెడ్డి, వంకా రామానుజ నేయులు, దుష్యంత్‌శెట్టి పాల్గొన్నారు.

# నిజాయితీ అధికారులంటే నాకెంతో గౌరవం


నిజాయితీగా పనిచేసే అధికారులంటే తనకెంతో గౌరవమని, ప్రజల కోసం పనిచేసే అధికారులను ఎప్పుడూ తాను పరిధి దాటి ఒక్కమాట కూడా మాట్లాడలేదని, అయితే అవినీతి అధికారులను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గత నెల 27న ఆయన నెల్లూరులోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను తానెంతో గౌరవించి ప్రోత్సహిస్తానని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులను మాత్రం సహించేది లేదని ఆయన అన్నారు. అసోసియేషన్ పేరుతో కొంతమంది తనపై లేనిపోని విమర్శలు చేయడం, ఆరోపణలు చేయడం తగదని, అవన్నీ అర్ధరహితమైనవేనని ఆయన అన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను సహించేది లేదని, అవసరమైతే అలాంటి అధికారులతో మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు తాను సిద్ధమేనని కాకాణి సవాల్ విసిరారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా సరే పనుల కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేసి ముడుపులేవైనా డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటాచలం జడ్పీటిసి వెంకట శేషయ్య, పొదలకూరు ఎంపిపి బ్రహ్మయ్య, నాయకులు భాస్కరగౌడ్ పాల్గొన్నారు.

# భూకబ్జాలను అడ్డుకున్నందుకే బెదిరింపులు

**- సీమాంధ్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆరోపణ**

భూకబ్జాలను అడ్డుకున్నందుకు కాకాణి అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రజాప్రతినిధులు హుందాగా, ప్రజలకు ఆదర్శంగా వుండాలే తప్ప అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సముచితం కాదని సీమాంధ్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చొప్పా రవీంద్రబాబు, సభ్యులు జి.రాఘవేంద్రరావు, ఎం.రాజేంద్ర తదితరులు మాట్లాడుతూ, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఆరోపణలు చేశారు. కాకాణి ఇటీవల వెంకటాచలం తహశీల్దారును ఫోన్‌లో అసభ్య పదజాలంతో దుర్భాషలాడారని వారు ఆరోపించారు. ఆ చర్యలను తాము సంఘపరంగా ఖండిస్తున్నామన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే తన చర్యలను సమర్ధించుకోవడం ఎంతవరకు సబబో ఎమ్మెల్యే విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అవినీతి గురించి, అవినీతిపరుల గురించి కాకాణి చేసిన ప్రస్తావనల విషయమై వారు మాట్లాడుతూ, తామేమీ అవినీతిని ప్రోత్స హించడం లేదని, సమర్ధించడం లేదని వారు అన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులెవరైనా శిక్షార్హులేనని, అయితే అలాంటి ఆధారాలుంటే బయటపెట్టి అవినీతిపరులను శిక్షించేందుకు చర్యలు తీసుకుంటే తామూ సంతోషిస్తామన్నారు. అంతేతప్ప, ప్రభుత్వ భూముల్లో తమ అనుచరులచేత రాత్రికి రాత్రే ఆక్రమణలు చేయించడం, కబ్జాలకు ప్రయత్నించడం సరికాదని వారు కాకాణిని ఉద్దేశించి విమర్శించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నవారిని అడ్డుకున్న అధికారులను బెదిరించడం సమంజసం కాదని వారన్నారు.

# అమ్మ భగవాన్ కల్యాణోత్సవం



నెల్లూరు, గీతామయి వృద్ధుల ఆశ్రమంలో గత నెల 27న అమ్మ భగవాన్ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు సంతపేటకు చెందిన భక్తబృందం భజన కార్యక్రమం వీనుల విందుగా సాగింది. టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి తాళ్లపాక అనూరాధ, కార్పొరేటర్లు పొత్తూరి శైలజ, జానకి, మేకల రజని పాల్గొన్నారు. ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం, వస్త్రదానం చేసారు. ఆశ్రమ నిర్వాహకులు తమ్మినేని పాండు, సరళ, భక్తబృందం సభ్యులు లక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకే మస్కా కొట్టారు

అధికారం చేతిలో వుంది కాబట్టి మెజార్టీ లేని ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో కూడా ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశంపార్టీ ఎగరేసుకుపోయే పరిస్థితి ఉండగా, నెల్లూరుజిల్లా వెంకటగిరిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరిగింది. ఇక్కడ వైకాపా వాళ్లు ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి అధికారపార్టీ ఎత్తులకు చెక్ పెట్టారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన వెంకటగిరి చేనేత సొసైటీ ఎన్నికల్లో మూడింటికిగాను రెండింటిని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ వాళ్లే చేజిక్కించుకున్నారు.

వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు చేనేత సొసైటీలకు జూన్ 27వ తేదీన ఎన్నికలు జరిగాయి. మొదట రాజరాజేశ్వరి సొసైటీకి 9నామినేషన్లే దాఖలు కావడంతో ఎటువంటి ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవమైంది. వీళ్లంతా వైసిపి సభ్యులే కావడంతో ఆ పార్టీ ఖాతాలోకి పోయింది. మిగిలిన బంగారుపేట, వరలక్ష్మి సొసైటీలకు నామినేషన్లు ఎక్కువ పడడంతో పోటీ తప్పనిసరైంది. ఈ దశలో తెలుగుదేశం నాయకులు రంగంలోకి దిగి రాజీ చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించి బంగారుపేట సొసైటీని తెలుగుదేశం దక్కించుకుంది. వరలక్ష్మి సొసైటీలోనే హైడ్రామా నడిచింది. ఇక్కడ కూడా టీడీపీ, వైసిపికి రాజీ కుదిరింది. టీడీపీకి అధ్యక్ష పదవి, వైసిపి వారికి ఉపాధ్యక్ష పదవులు ఇచ్చేలా మాట్లాడుకున్నారు. ఈమేరకు టీడీపీ నుండి నాలుగు, వైసిపి నుండి ఐదు నామినేషన్లనే వుంచి మిగతా వాటిని ఉపసంహరింపజేసారు. ఇక్కడకూడా సభ్యులు ఏకగ్రీవమయ్యారు. వెంటనే వైసిపి వాళ్లు అలర్ట్ అయ్యారు. తమకు 5మంది సభ్యులు ఉండడంతో అధ్యక్షురాలిగా తమ పార్టీ సభ్యురాలిని ప్రతిపాదించారు. దీంతో అధికార పార్టీ నాయకులకు తల తిరిగినంత పనైంది.

# ప్రజల చెంతకు ప్రభుత్వ పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ఏర్పాటు చేస్తోందని, అయితే వాటిని ప్రజలు సక్రమంగా వినియోగించుకునేలా, ఆ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించేలా కృషి చేయాలని టిడిపి జిల్లాశాఖ అధ్యక్షుడు బీద రవిచంద్ర పార్టీలోని ముఖ్యనేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బుధవారం నెల్లూరులోని టిడిపి కార్యాలయంలో మండలాల్లోని పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా వుంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు సహకరించాలని ఆయన కోరారు. అందుకు వివిధ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకుని, సమావేశాలు నిర్వహించి, ఆ వివరాలను జిల్లా కమిటీకి, రాష్ట్ర కమిటీకి తెలియజేయాలని ఆయన సూచించారు. కమిటీల సమావేశాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల నుంచే సమావేశాలను ప్రారంభించాలని, ప్రతి నెలా 9 వ తేదీన గ్రామ కమిటీ, 14వ తేదీన మండల కమిటీ, 18న నియోజకవర్గ కమిటీ, 24వ తేదీన జిల్లా కమిటీ సమావేశాలు తప్పకుండా నిర్వహించాలని ఆయన సూచించారు. కమిటీ సమావేశాలను పర్యవేక్షించేందుకు ప్రతి రెండు మండలాలకు ఒక సమన్వయకర్తను నియమించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ అందిస్తోన్న శిక్షణా కార్యక్రమాలను కార్యకర్తలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి తాళ్లపాక అనూరాధ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాదరావు, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, టిడిపి నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# మద్యం మహారాజ్‌కీ జై

## • మద్యం దుకాణాల లాటరీ జాతర ముగిసింది

మద్యం షాపులకు లాటరీ జాతర ముగిసింది. నోటిఫికేషన్, దరఖాస్తుల స్వీకరణ తతంగమంతా పూర్తి చేసి జూలై 29వ తేదీన నెల్లూరులోని మద్యపానాన్ని పూర్తిగా వ్యతిరేకించిన మహాత్మాగాంధీ సతీమణి పేరుతో నిర్మించిన కస్తూర్బా కళాక్షేత్రంలో మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహించారు. 29వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ లక్కీడిప్ తంతు సాగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, అదనపు జాయింట్ కలెక్టర్ సాల్మన్‌రాజ్‌లు ఈ లాటరీ ప్రక్రియను పర్యవేక్షించారు.

జిల్లాలో మొత్తం 348మద్యం దుకాణాలుండగా వీటిలో 35షాపులను ప్రభుత్వమే నడపాలని నిర్ణయించింది. ఇవన్నీ కూడా బాగా ఆదాయం వచ్చే షాపులే! వీటిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడంతో మద్యం వ్యాపారుల ఉత్సాహంపై నీళ్లు చల్లినట్లయ్యింది. మిగిలిన 313షాపులకు 5838మంది దరఖాస్తులు వేసారు. వీటిలో 22షాపులకు ఒక్కో దరఖాస్తు మాత్రమే రావడంతో వాటికి లాటరీ పని లేకుండాపోయింది. మిగిలిన షాపులకు లాటరీ తీసి విజేతలను ప్రకటించారు.

### నీరుగారిన సిండికేట్‌లు

మద్యం వ్యాపారం అంటేనే సిండికేట్ల మయం. మారిన ఎక్సైజ్ పాలసీ మూలంగా గతంలో మద్యం వ్యాపారంలో వున్న కొందరు ఈ టెండర్లకు దూరంగా వున్నారు. కాని మద్యం వ్యాపారంతో అనుబంధం పెనవేసుకున్నవాళ్లు మాత్రం దీనిని వదలలేకపోయారు. ఎప్పటిలాగానే సిండికేట్‌లు ఏర్పాటు చేసుకుని తాము టార్గెట్ చేసిన షాపులకు భారీ ఎత్తున దరఖాస్తులు వేయించారు. ఒక్కో దరఖాస్తు ఫీజు 50వేల రూపాయలు. ఒక్కో సిండికేట్ పాతిక నుండి వంద దరఖాస్తుల దాకా వేసింది. నాలుగైదు దరఖాస్తులు వేసినవారికి ఒకటి, రెండు షాపులన్నా దక్కాయి. పాతిక, యాభై, తొంభైలలో దరఖాస్తులు వేసిన సిండికేట్లకు ఒక్క షాపు కూడా రాకపోవడంతో లక్షలాది రూపాయలలో వాళ్లు ఫీజును నష్టపోవాల్సి వచ్చింది. ముఖ్యంగా ప్రధానమైన మండల కేంద్రాలలో, పట్టణాలలో మద్యం వ్యాపారులు రాజీపడి పోటీ లేకుండా దుకాణాలను దక్కించుకోవడం విశేషం. పురుషులకు పోటీగా మహిళల పేర్లతో కూడా దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి. లాటరీలో కూడా వారి పేర్లు ఎక్కువగా వచ్చాయి. అదృష్టం పరీక్షించుకుందామని దరఖాస్తులు వేసిన కొందరికి లాటరీ తగిలింది. మద్యం షాపులు నిర్వహించాలంటే వారికి కష్టం, వీళ్లంతా కూడా బ్లాక్‌లో తమ షాపులను అమ్ముకోవడం, లేదా ఈ వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని భాగస్వాములుగా చేసుకోవడం చేసారు.



కాగా జిల్లాలో 22దుకాణాలకు అసలు దరఖాస్తులే పడలేదు. నెల్లూరు జేమ్స్ గార్డెన్స్ దుకాణానికి అత్యధికంగా 193దరఖాస్తులు వచ్చాయి. వెంకటాచలం మండలం కసుమూరు దుకాణానికి 187, వెంకటాచలం దుకాణానికి 166, చిట్టమూరు మండలం కొత్తగుంట దుకాణానికి 153దరఖాస్తులు రావడం విశేషం. ఈ షాపుల లైసెన్స్ ద్వారా ఈ రెండేళ్లలో ప్రభుత్వానికి 114.78కోట్ల ఆదాయం రానుంది. ఇక మద్యం అమ్మకాల ద్వారా ఏడాదికి ఈ జిల్లా నుండే 800కోట్ల దాకా ఆదాయం లభించొచ్చు. మొత్తానికి మద్యం జాతరను ముగించి అధికారులు చేతులు దులుపుకున్నారు.

● కల్యాణ వైభవం

# డా॥ ప్రశాంతి - డా॥ మనోజ్ ప్రభాకర్



ప్రముఖ వైద్య నిపుణులు, చెన్నైలోని తెలుగువారికి కొండంత అండగా నిలుస్తున్న మన నెల్లూరీయుడు డా॥ సి.యం.కె.రెడ్డి సోదరుడు కీ॥శే॥ బాబురెడ్డి మనుమరాలు(డా॥ సునంద-ప్రొఫెసర్ దామోదరన్‌ల కుమార్తె) **డా॥ ప్రశాంతి - డా॥ మనోజ్‌ప్రభాకర్** (శ్రీమతి రేవతి - రవిచంద్రన్‌ల కుమారుడు)ల కల్యాణం జూన్ 29న చెన్నైలో జరిగింది. ఈ శుభవేడుకలో తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు 'లాయర్' శుభాశీస్సులు.

## శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా
# రచయితల సంఘం ఆవిర్భావం

### - అధ్యక్షునిగా చిన్ని నారాయణరావు



నెల్లూరులో నూతనంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా రచయితల సంఘం ఆవిర్భవించింది. సాహితీరంగంలో విశేష కృషి చేస్తూ పలు అవార్డులు అందుకున్న ప్రముఖ కవి చిన్ని నారాయణరావు అధ్యక్షునిగా, కవి-రచయిత ఈతకోట సుబ్బారావు ప్రధానకార్యదర్శిగా ఈ సంఘానికి నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ప్రముఖ వైద్యులు, కవి-రచయిత డాక్టర్ ఈదూరు సుధాకర్ ఈ సంఘానికి గౌరవ అధ్యక్షునిగా ఎంపికయ్యారు. జిల్లాలో సాహిత్యపోషణకు మరింత స్ఫూర్తినిచ్చేందుకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేశామని డాక్టర్ ఈదూరు సుధాకర్ ఈ సందర్భంగా ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. సంఘం అధ్యక్షుడు చిన్ని నారాయణరావు మాట్లాడుతూ, భవిష్యత్తులో తమ సంఘం ఆధ్వర్యంలో పలు సాహితీ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. జులై 26వ తేదీన నెల్లూరులో తమ సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సాహిత్య సదస్సు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సుప్రసిద్ధ సాహితీవేత్తలు పాల్గొననున్నారని చెప్పారు.

కాగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షునిగా డాక్టర్ ఈదూరు సుధాకర్, అధ్యక్షునిగా చిన్ని నారాయణరావు, ప్రధాన కార్యదర్శిగా ఈతకోట సుబ్బారావు ఎంపికయ్యారని, అదేవిధంగా ఉపాధ్యక్షునిగా ఏటూరు నాగేంద్రరావు, సంయుక్త కార్యదర్శిగా దగ్గుమాటి పద్మాకర్, కోశాధికారిగా వంజవాక సతీష్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా బొగ్గవరపు రాధాకృష్ణమూర్తి, ఇందిరాలక్ష్మి, బొగ్గవరపు మస్తానయ్య ఎంపికయ్యారని అధ్యక్షులు చిన్ని నారాయణరావు తెలిపారు. ఈ సంఘానికి జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన చిన్ని నారాయణరావుకు 'లాయర్' అభినందనలు.




# విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

జూన్ 30వ తేదీన నెల్లూరు మనుమసిద్ధినగర్‌లోని ఏఎంఎం ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సంస్థ వాళ్ల కోటి పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు, పలకలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.జగదీష్, సౌత్‌మోపూరు ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ మోపూరు పెంచలయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రొంపిచర్ల శివరామయ్య ఆచారి, ప్రధానోపాధ్యాయులు జ్ఞానరత్నం, కె.మోహనాచారి, కె.వెంకటశేషయ్య ఆచారి, లేబూరు రాజేంద్రప్రసాద్ ఆచారి, లేబూరు నాగేంద్ర ఆచారి, లేబూరు గోపీకృష్ణ ఆచారి, భాస్కరాచారి, సీతారామయ్య ఆచారి, వాసు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు నెల్లూరు పోలీసు


ఈ నెల 14 నుండి మొదలుకానున్న గోదావరి పుష్కరాలకు జిల్లా నుండి పోలీసులను భారీ ఎత్తున తరలిస్తున్నారు. పుష్కరాల డ్యూటీలో ఎక్కువ రోజులు ఉండాల్సి వస్తుంది. దీంతో కొంతమంది సిబ్బంది అనారోగ్య కారణాలతో అక్కడకు పోవడం తప్పించుకుంటున్నారు.

## రూప్‌కు 'యువ' పగ్గాలు



వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కార్పొరేటర్ పి.రూప్‌కుమార్‌యాదవ్‌ను నియమించారు. రూప్‌కుమార్ నెల్లూరు నగర పాలక సంస్థలో పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే పి.అనిల్ కుమార్‌యాదవ్ యువజన విభాగం అధ్యక్షుడిగా వున్నారు.


ఆత్మీయాభినందనలు




జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని మారుమూల ప్రాంతాలకు సైతం పరిచయం చేస్తూ... ప్రభుత్వ పథకాలను పల్లెల ముంగిట నిలుపుతున్న మా అబ్బాయి, "REEDS" స్థాపకుడు


**శ్రీ సోమవరపు రవికుమార్‌రెడ్డి**

అమెరికన్ సెంటినల్ యూనివర్శిటీ నుంచి "డాక్టర్ ఆఫ్ లెటర్స్" పురస్కారం అందుకున్న సందర్భంగా మా ఆత్మీయాభినందనలు.

**డాక్టర్ వేణుంబాక శ్రీనివాసులురెడ్డి - సౌందర్యమ్మ**
ఆప్తమాలజి, అపోలో హాస్పిటల్, చెన్నై
**వేణుంబాక శరత్‌రెడ్డి - నిశ్చలరెడ్డి**, అమెరికా







మా రవికి ఆత్మీయాభినందనలు

సామాజిక సేవలో ముందుంటూ "REEDS" (Rural Economic and Educational Society) సంస్థను స్థాపించి పేదల జీవితాలలో మంచి మార్పును తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న మా అబ్బాయి **శ్రీ సోమవరపు రవికుమార్‌రెడ్డి**కి మా ఆత్మీయఅభినందనలు.

హైదరాబాద్‌లో ప్రముఖ ఛార్టెర్డ్ అకౌంటెంట్‌గా వుంటూ, సమాజ సేవలో పాల్గొంటూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి ఖ్యాతి తెచ్చుకుని అమెరికాలోని అమెరికన్ సెంటినల్ యూనివర్శిటీ నుంచి "డాక్టర్ ఆఫ్ లెటర్స్" పురస్కారం అందుకొని సింహపురి సీమకే గర్వకారణంగా నిలిచిన మా రవికి.. మనసారా మా శుభాభినందనలు.

ఇట్లు మీ...

**కొండూరు హరినారాయణరెడ్డి - సత్యవతి**, నెల్లూరు
**కోడూరు సురేఖ - శ్రీహరిరెడ్డి**, హైదరాబాద్
**బండ్ల సునీత - శ్యాంప్రసాద్**, హైదరాబాద్
**కొండూరు వంశీకృష్ణారెడ్డి - సుజాతలక్ష్మి**, హైదరాబాద్

# 'ప్రభా'తం

## నిందలపై మౌనమేల?

**లలిత్ మోడీ వ్యవహారంలో బిజేపీ నేతలపై వచ్చిన ఆరోపణలు బిజేపీని ఇరుకున పడవేస్తున్నాయి. అవినీతి మచ్చ లేకుండా పాలన సాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఇవి శిరోభారంగా పరిణమిస్తున్నాయి. కాంగ్రెస్ ఇదే అదునుగా బిజేపీపై తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి. ఈ వ్యవహారంలో ప్రధాని, బిజేపీ అగ్రనేతలు ఇకనైనా మౌనముద్రను వీడి, ఆరోపణల నిగ్గు తేల్చేందుకు తగు నిర్ణయానికి రావాల్సిన అవసరం ఎంతైనా వుంది.**

మొన్నటిదాకా యోగ ముద్రలో వున్న కమలనాధులు ఇప్పుడు మౌనముద్రలో వున్నారు. యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ప్రధాని నరేంద్రమోడీతో పాటు, బిజెపి అగ్రనాయకులుగా వున్న అనేకమంది ఇప్పుడు మౌనమే శరణం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే, ఈ మౌనాన్ని దిగ్విజయసింగ్ వంటి కాంగ్రెస్ నాయకులు మాత్రం భరించలేకున్నారు.

దేశంలో బిజెపి పాలనకు ఏడాది దిగ్విజయంగా గడిచిపోవడం, విశుద్ధమైన పాలన అందిస్తున్న నరేంద్రమోడీకి పాలనలో మంచి మార్కులు రావడం కాంగ్రెస్ వారికి అసలు గిట్టడం లేదు. ఏదోవిధంగా విమర్శలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకుంటున్న కాంగ్రెస్‌కు, ఇప్పుడు మంచి విమర్శల మేతే దొరికినట్లయింది. అందుకు తగ్గట్టుగా బిజెపి కురువృద్ధుడు అద్వానీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనం కావడం ఒక ఎత్తయితే, ఆ విమర్శలనే సాకుగా తీసుకుని బిజెపిపై, ప్రత్యేకించి ప్రధాని వైఖరిపై కాంగ్రెస్ విమర్శలకు దిగడం విశేషం. వారి మాటలతో వారినే విమర్శించడం కాంగ్రెస్‌కు అచ్చొచ్చిన విద్య అని అందరికీ తెలిసిందే! దేశంలో ఎమర్జన్సీ విధించి 40 ఏళ్ళు గడిచిన సందర్భంగా అద్వానీ మాట్లాడుతూ, మళ్ళీ అలాంటి పరిస్థితి రాదని చెప్ప లేమని వ్యాఖ్యానించడం సంచలనానికి దారితీసింది. అయితే, ఎమర్జన్సీ వ్యవహారం తమకు సంబంధించినది కాదు కనుక, ఆ వ్యాఖ్యలు తమను ఉద్దేశించి చేసినవి కాదని కమలనాధులు చెప్పుకుంటున్నప్పటికీ, అద్వానీ నేటి పరిస్థితుల పట్ల, ప్రధాని నరేంద్రమోడీ తీరుపట్ల, పార్టీ సీనియర్ నాయకుల వ్యవహార శైలి పట్ల కొంతమేరకు అసంతృప్తితో ఈ వ్యాఖ్యలు చేసి వుంటారేమోనన్న భావన అందరిలో కలుగుతోంది. ముఖ్యంగా, ప్రజాప్రతినిధులుగా వున్నవారు బాధ్యతా యుతంగా, నిజాయితీగా మెలగాల్సిన అవసరం వుంటుందన్న అద్వానీ వ్యాఖ్యలు ఆ పార్టీలో ఎవరికి వారు తమను తాము ఒకసారి తరచిచూసుకునేలా చేశాయనుకోవచ్చు. అయితే, అద్వానీ తన సాధారణ శైలిలో అలా మాట్లాడి వుంటారే తప్ప, ప్రత్యేకించి ఎవరినీ ఉద్దేశించి వుండకపోవచ్చు గానీ, ఆ మాటల వెనుక నిగూఢార్థం ఏమైవుంటుందా అన్నది దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బహుశా ఆయన మాటలు, ఇటీవల లలిత్ మోడీ వ్యవహారంలో ఆరోపణలకు గురవుతున్న విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరా రాజేలను ఉద్దేశించినవి అయివుండవచ్చేమోననే అభిప్రాయం కూడా సర్వత్రా వినిపిస్తోంది. ఆర్థిక వ్యవహారాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తప్పుబట్టి కేసులు పెట్టిన ఐపిఎల్ మాజీ కమిషనర్ లలిత్‌మోడీ విదేశాలకు వెళ్ళేందుకు లేఖలు ఇచ్చి ఆయనకు సాయం అందించారంటూ ఆ ఇద్దరు నేతలపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, వారిద్దరూ తమ పదవులకు రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తుండడం అందరికీ తెలిసిందే. లలిత్‌మోడీకి సాయపడిన బిజెపి నాయకులంతా తమ పదవులకు రాజీనామాలు చేయాలంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గులామ్ నబీ అజాద్ డిమాండ్ చేయడంతో, బిజెపికి ఈ పరిస్థితి మరింత సంకటంగా మారింది. అది అటు తిరిగి, ఇటు తిరిగి పార్టీ అగ్రనేతలకు, ప్రధాని నరేంద్రమోడీకి శిరోభారంగా పరిణమిస్తోంది. బిజెపి ఏడాది పాలనలో అవినీతి మచ్చుకైనా జరగలేదని కమలనాధులు సంతోషంగా వుంటే, ఇప్పుడు ఈ వ్యవహారంలో తమ పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్యమైన నాయకుల మీద ఇలాంటి ఆరోపణలు రావడం బిజెపిని ఇరుకున పడవేస్తోంది. స్వచ్ఛభారత్, మేకిన్ ఇండియా, జన్ ధన్, భేటీ బచావ్, యోగా దినోత్సవం వంటి అపురూపమైన విధానాలతో ప్రధాని నరేంద్రమోడీ దేశ భవిష్యత్తు కోసం అనేక పథకాలు చేపడుతూ, దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంటున్న తరుణంలో, ఇప్పుడు తమ పార్టీ ముఖ్యులమీదే అలాంటి ఆరోపణలు రావడం కమలనాధులకు మనోవేదనగా వుంటోంది. ఇదే అదనుగా, కాంగ్రెస్ అదేపనిగా ఆ ఆరోపణలను మరింత తీవ్రం చేస్తుండడంతో వాటిని ఎలా ఎదుర్కోవాలో అర్థంకాక, బిజెపి అడకత్తెరలో పోకచెక్కలా నలిగి పోతోంది. అందులోనూ కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను తీవ్రంగా విమర్శిస్తూ, ప్రజలకు అవినీతి లేని నీతివంతమైన పాలన అందిస్తామన్న బిజెపి, ఇప్పుడు ఈ పరిస్థితి నుంచి ఎలా బయట పడాలోనని లోలోపలే మల్లగుల్లాలు పడుతోంది. లలిత్‌మోడీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొం టున్నవారిపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోన్న నేపథ్యంలో, అసలు ఆ వ్యవహారం ఏమిటి?.. అందులో బిజెపి నాయకుల పాత్ర ఎంత?..ఎవరి దోషం ఎంతెంత?..అన్నది ముందు నిగ్గు తేల్చాల్సి వుంది. వీటిపై సరైన దిశలో సమగ్ర విచారణకు ఆదేశించి బిజెపి తన నిజాయితీని నిలబెట్టుకోవాల్సి వుంది. అయితే, కార్యదక్షునిగా, దేశభక్తి-చిత్తశుద్ధి మెండుగా వున్న మహానేతగా, అవినీతిని రూపుమాపే జననేతగా, ఎంతటి జటిలమైన విషయాన్నయినా పరిష్కరించగల సమర్థవంతమైన నాయకత్వ పటిమవున్న ప్రధానిగా పేరొందిన నరేంద్రమోడీ ఈ విషయంలో తగినవిధంగా స్పందించకపోవడం ఏమిటా అని సామాన్యులు సైతం ఆశ్చర్యపోతున్నారు. అవినీతి మచ్చ అంటకుండా పాలన సాగిస్తున్న ప్రధాని తలచుకుంటే ఈ వ్యవహారంలో నిజానిజాలను వెలికితీసి ప్రజలకు బహిర్గతం చేయడం పెద్ద పనేమీ కాదనీ, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ మరిన్ని ఆరోపణలకు దిగుతున్నా ప్రధాని మౌనంగా వుండడం ఏమిటనీ సర్వత్రా చర్చనీయాంశంగా వుంది.

కాంగ్రెస్‌పై ఆరోపణలు వచ్చినప్పుడు విమర్శల వర్షం కురిపించిన కమలనాధులకు, ఇప్పుడు తమ పార్టీ నాయకులపైనే ఆరోపణలు వచ్చినప్పుడు, ఆ ఆరోపణలు నిరాధారమైనవని నిరూపించుకోవాల్సిన అవసరం కూడా వుందని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఇకనైనా ప్రధానితో పాటు, బిజెపి అగ్రనేతలు మౌనముద్రను వీడి, ఈ ఆరోపణల వ్యవహారం నిగ్గు తేల్చేందుకు ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావాల్సి వుంది. తద్వారా తమ పాలనలో చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి వుంది.

## ప్రభుత్వ సంగీత పాఠశాలలో అడ్మిషన్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు ఆర్టీసీ సమీపంలోగల ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి.మునికుమార్ తెలిపారు. నాలుగేళ్ళ సర్టిఫికేట్ కోర్సు, అనంతరం రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కర్ణాటక గాత్రం, వయోలిన్, వీణ, భరతనాట్యం, ఫ్లూట్, మృదంగాలలో శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎనిమిదేళ్ళ వయసు వారి నుంచి ఏ వయసువారైనా నిష్ణాతులైన అధ్యాపకుల వద్ద సంగీత, నృత్య సాధన చేయవచ్చని తెలిపారు. ప్రతికోర్సుకు సంవత్సరానికి రూ.550లు చెల్లించాలని, అడ్మిషన్ ఫీజు రూ.500లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కోర్సులను పూర్తి చేసిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాలకు 0861-2328285, 9440921188 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వమే పుష్కరాలను నిర్వహించడమా?

పుష్కరాలను ప్రభుత్వం నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అందరూ హేతువాద భావాలు కలిగి అజ్ఞానాన్ని, అంధవిశ్వాసాలను ప్రశ్నించాలని తెనాలికి చెందిన ప్రముఖ రచయిత ముత్తేవి రవీంద్రనాథ్ తెలిపారు. ఆదివారం నెల్లూరు టౌన్‌హాలు వర్ధమాన సమాజంలో ప్రగతిశీల ప్రజావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన హేతువాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవుడు తరతరాలుగా సృష్టి ఏర్పడడాన్ని శోధిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడన్నారు. సమస్యలకు పరిష్కారాలను తన ఆలోచనలు, అనుభవాలతో కనుగొన్నాడేగాని ఏదో అదృష్టశక్తి, దేవుడి లాంటి విషయాలు అభివృద్ధికి ఉపయోగపడలేదని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లే శోభాయాత్రలకు జనసమీకరణ చేసే అంశాన్ని ఎలా అర్థం చేసుకోవాలని, అభివృద్ధికి నోచుకోని గ్రామాలు అనేకం వుండగా వేలకోట్ల రూపాయలను పుష్కరాలకు ఖర్చు పెట్టడం అవివేకమన్నారు.

## చిరంజీవి జన్మదిన వారోత్సవాలు

రాష్ట్ర చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలను ఆగస్టు 15 నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలిండియా చిరంజీవి యువత ప్రెసిడెంట్ స్వామినాయుడు తెలిపారు. ఆదివారం నెల్లూరులోని ఓ హోటల్‌లో అన్ని జిల్లాల నుంచి వచ్చిన చిరంజీవి యువత ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటడంతో ప్రారంభించి మెగా రక్తదాన శిబిరం, అన్నదానం, గోవులకు ప్రత్యేకపూజలు, పేద మహిళలకు చీరల పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్వామినాయుడు తెలిపారు. ఆగస్టు 22న చిరంజీవి జన్మదినోత్సవాన్ని హైదారాబాద్‌లో నిర్వహిస్తామన్నారు.

## 'మల్లి' జీవిత చరిత్రపై కరపత్రం

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పర్వతారోహకుడు, సింహపురీయుడైన దివంగత మల్లి మస్తాన్‌బాబు జీవితచరిత్రను తెలిపే కరపత్రాన్ని ఆదివారం నెల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కృష్ణమోహన్ మాట్లాడుతూ మస్తాన్‌బాబు అద్వితీయమైన పర్వతారోహకుడని, ఆయన త్యాగాలను గుర్తించి ప్రభుత్వం పద్మ పురస్కారం ఇవ్వాలని కోరారు. మల్లి మస్తాన్‌బాబు వీరోచిత సాహసాలను వివరిస్తూ ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన పలు అంశాలను కరపత్రంగా ముద్రించామని, వాటిని జిల్లాలోని అన్ని పాఠశాలలకు పంపిణీచేసి, విద్యార్థులకు స్ఫూర్తివంతంగా వుండేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆంజనేయులు, సుబ్బారావు, రవికుమార్, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీనివాస కల్యాణం

నెల్లూరు, స్టోన్‌హౌస్‌పేటలో వున్న ఉడ్‌హౌస్ సంఘంలో ఆదివారం రాత్రి శ్రీనివాస కల్యాణం వేడుకగా జరిగింది. సింహపురి గోవిందమాల కమిటీ, కొలపర్తి రమేష్ మిత్రమండలి, కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డితో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.




## నగర సమస్యలపై శ్రద్ధ ఏదీ?

నెల్లూరు నగరం జనాభాలో మాత్రం శరవేగంగా పయనిస్తుంది. కాని దురదృష్టవశాత్తు అనేక సమస్యలు నగరాన్ని పట్టి పీడిస్తున్నాయి. ముఖ్యంగా రహదార్ల పరిస్థితి. డ్రైనేజీ, కాలుష్యం, పరిసరాల శుభ్రత వంటి సమస్యలు చాలామేరకు పరిష్కరించాల్సి వుంది. అంతేగాక వాహనాలు నిర్ధారించబడిన వేగ పరిమితిని మించి పోతున్నాయి. దానివలన పాదచారులు రోడ్ల మీదకు రావాలంటే భయపడుతున్నారు. ప్రైవేటు టౌన్ బస్సులు కాలుష్యం వెదజల్లుతూ మితిమీరిన వేగంతో జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాలలో కూడా పయనిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ సమస్య తిష్టవేసుకొని వుంది. నెల్లూరు కార్పొరేషన్‌గా ప్రకటించినప్పటికీ ఇంకా అభివృద్ధిపథంలో లేదు. అదే విధంగా నేర సంస్కృతి పెచ్చుమీరిపోతోంది. **- పెండెల రాజశేఖర్, నెల్లూరు.**

## తీవ్రవాదం కోరలు పీకాలి

ప్రపంచంలోని వివిధ దేశాలలో ఐఎస్ఐఎస్ తీవ్రవాదం వేళ్లూనుకుంటోంది. తీవ్రవాద చర్యలు మరీ అమానుషంగా ఉంటున్నాయి. మతం పేరుతో జరిగే నరమేధాన్ని ఏ దేవుడూ హర్షించడు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలి. క్యాన్సర్‌లా ఇది అన్ని దేశాలకూ పాకకముందే ఏరిపారేయాలి.

**పి.సంతోష్‌జీవన్, నెల్లూరు.**

## అప్పుడే మరకలా?

దేశ ప్రజలు నరేంద్ర మోడీ మీద ఎన్నో ఆశలు పెట్టుకుని వున్నారు. అవినీతి రహిత పాలన ఆయన వలనే సాధ్యమంటూ తిరుగులేని మెజార్టీని అందించారు. కాని ప్రజల ఆశలకు భంగం వాటిల్లుతోంది. సుష్మాస్వరాజ్, వసుంధరరాజే, పంకజ్‌ముండే, స్మృతిఇరానీలు వివాదాస్పదంలో ఉన్నారు. మోడీ ప్రభుత్వానికి మచ్చ తెచ్చారు. వీరి మీద వచ్చిన ఆరోపణలు నిజమా? కాదా? నిగ్గుతేల్చి మోడీ తన నిజాయితీని నిరూపించుకోవాలి. **జి.శివనారాయణరెడ్డి, ప్రొద్దుటూరు.**

## ఆగ్రహించిన అవని

ఆపన్నులకు పట్టెడన్నం పెట్టే భూములను రైతుల నుండి బలవంతంగా లాక్కో డానికి భూసేకరణ(భూకబ్జా) బిల్లు తెచ్చిన పర్యవసానమే భూకంపాల పరంపర. భూసేకరణ బిల్లు ఉపసంహరించుకుని లక్షలాదిమందిని భూకంప బాధితులు కావడాన్ని ఆపాలి. **కురుగూరు రంగనాథం, నెల్లూరు.**

# మాగుంటకు లైన్ క్లియర్



**ప్రకాశం జిల్లా స్థానిక శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి లైన్ క్లియర్ అయినట్లే! వైకాపా ఎన్నికలను బాయ్‌కాట్ చేయడంతో మాగుంటకు గెలుపు లాంఛనమైంది. ఒంగోలులో గెలుపు ఇంత సులభంగా వుంటుందని తెలుగుదేశం నాయకులు కూడా ఊహించలేదు.**

ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం కంటే వైకాపాకే స్థానిక సంస్థల్లో బలముంది. ఇటీవల చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, జడ్పీ వైస్‌ఛైర్మన్ బాలాజీలు తెలుగుదేశంలో చేరారు. దీంతో స్థానిక సంస్థల పరంగా ఆ పార్టీకి బలం పెరిగింది. ముఖ్యంగా అధికారపార్టీ అభ్యర్థి కావడమే మాగుంట ఎమ్మెల్సీ కావడానికి మార్గమైంది. అధికారపార్టీ కావడంతో వైకాపా సభ్యులు కొంతమంది తెలుగుదేశంలో చేరారు. అధికార బలం నుండి తమ పార్టీ సభ్యులను కాపాడుకోవడం వైకాపా నాయకులకు కష్టమైపోయింది. అదీగాక ఆర్థికంగా వైకాపా అభ్యర్థి బలహీనమయ్యాడు. అధికారం, ధనం ముందు వైకాపా వాళ్ళు నిలవలేకపోయారు. తమ సభ్యులను అధికారపార్టీ వాళ్ళు కోడిపిల్లలు మాదిరిగా ఎత్తుకుపోతుంటే గుడ్లప్పగించి చూస్తుండడం తప్ప ఇంకేమీ చేయలేకపోయారు. ఎన్నికలకు ముందు అక్రమాలకు నిరసనగా వైకాపా ఎన్నికలను బాయ్‌కాట్ చేయడంతో మాగుంట ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం లాంఛనప్రాయమే అయ్యింది.

- వివాదానికి విరామం

# వెనక్కి తగ్గిన కలెక్టర్ జానకి



మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో నెలకొన్న వివాదానికి తాత్కాలికంగా తెరపడింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యల వల్ల అనుకున్నంత వేగంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నారు. కక్కసుల నిర్మాణంలో మీ జిల్లా ఎందుకు వెనుకబడిందని వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు అడిగితే జిల్లా కలెక్టర్‌గా జానకి సమాధానం చెప్పుకోవాలి. పరిస్థితిని అంత దూరం దాకా తెచ్చుకోవడమెందుకని, ఆమె మరుగుదొడ్ల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలనుకున్నారు. ఈ పరంపరలో ఈ పనులలో వెనుకబడ్డ సైదాపురం, పొదలకూరు ఎంపీపీఓలను, ఒక ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇని సస్పెండ్ చేశారు. దీనిపై ఉద్యోగులు ఆగ్రహం చెందారు. ఈరోజు వీళ్లను... రేపు మమ్మల్ని సస్పెండ్ చేయకుండా వుంటారా అనే గ్యారంటీ ఏంటి... అసలు క్రిందిస్థాయిలో సమస్యలు తెలుసుకోకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేసుకుంటూపోతే ఎలా... ఈరోజు వాళ్లు... రేపు మేమా... ఇలా ఆలోచనలో పడ్డ ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమై ఏక తాటి మీద నిలిచారు. అందరూ కలిసి సామూహిక సెలవులు పెట్టాలనుకున్నారు.

దీంతో కొందరు ఉద్యోగుల సంఘాల నాయకులు రంగ ప్రవేశం చేసారు. ఉద్యోగులు సామూహిక ఆందోళనకు దిగుతున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎంపిడిఓల సస్పెండ్ విషయంలో ఆమె మనసు మార్చుకుంది. సస్పెండ్‌కు గురైన వారి పనితీరు మెరుగుపరచుకోవడానికి కొంత గడువు ఇవ్వడంతో వివాదం సర్దుమణిగింది.

# ఎమ్మెల్యేలకు ధీటుగా ఎమ్మెల్సీలు







జిల్లా నుండి శాసనసభలో 10మంది ఎమ్మెల్యేలున్నారు. అంతకుముందు 11మంది ఉండేవాళ్లు. పునర్విభజన తర్వాత ఒకటి తగ్గింది. 2014అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా నుండి ఎంపికైన 10మంది ఎమ్మెల్యేలలో కురుగొండ్ల రామకృష్ణ, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు తప్పితే మిగతా 8మంది ఎమ్మెల్యేలు శాసనసభలో తొలిసారి అడుగుపెట్టిన వాళ్ళే! అనుభవం తక్కువ. అదీగాక జిల్లాలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు ముగ్గురే! ఏడుగురు వైకాపా ఎమ్మెల్యేలు. అందరూ కొత్త కావడం ప్రజాసమస్యలపై వాణి వినిపించడంలో అనుభవం లేకపోవడంతో జిల్లా ప్రయోజనాలపై పోరాడే వారు లేరనిపించింది. అయితే గడిచిన ఏడాదికాలంలో కొత్త వారైనప్పటికీ శాసనసభలో ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకురావడంలోనూ, ప్రభుత్వ వైఫల్యాలపై దాడి చేయడంలోనూ జిల్లా వైకాపా ఎమ్మెల్యేలు సక్సెస్ కాగలిగారు. శాసనసభలో జిల్లా నుండి వైకాపా బలంగా వుండగా, శాసనసభకు సమాంతర అధికారంతో నడిచే శాసనమండలిలో మాత్రం జిల్లా నుండి తెలుగుదేశందే పైచేయిగా నిలిచింది. దీనికితోడు శాసనమండలిలో కొంతవరకు అనుభవజ్ఞులు వున్నారు. జనవిజ్ఞాన వేదిక నుండి వచ్చిన విఠపు బాలసుబ్రహ్మణ్యం మండలిలో సీనియర్ సభ్యుడు. రెండోసారి మండలిలో ఆయన కొనసాగుతున్నారు. చాలా అనుభవజ్ఞుడు. విజ్ఞానవంతుడు. ఇక మున్సిపల్ మంత్రి నారాయణ కూడా ఎమ్మెల్సీగానే ఉన్నాడు. స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి గతంలో (మిగతా 11వ పేజీలో)

# వెక్కిరిస్తున్న వెనామీ!



నెల్లూరుజిల్లా అంటే ఒకప్పుడు వ్యవసాయం తప్ప ఇంకేమీ ఉండేది కాదు. ఆ తర్వాత వివిధ వ్యాపారాలు, పరిశ్రమలు విస్తరిస్తూ వచ్చాయి. ఈ జిల్లాలో సముద్రతీర ప్రాంత రైతాంగాన్ని మాత్రం ఆర్థికంగా అత్యున్నత స్థాయికి తీసుకెళ్లింది ఆక్వా రంగమే. వ్యవసాయం చేస్తే అరకొర మాత్రమే ఆదాయం. కాని ఆక్వాసాగుతో రైతులు లక్షలు, కోట్లు కళ్ల జూసారు. పదేళ్ల వరి పండిస్తే రాని ఆదాయాన్ని పదినెలల ఆక్వాసాగులో చూసారు. ఈ ఆక్వాసాగుతోనే చాలామంది రైతులు లక్షలు దాటి కోట్లలోకి వెళ్లారు. ఆర్థికంగా స్థితిమంతులయ్యారు.

దాదాపు రెండు దశాబ్దాలుగా నెల్లూరుజిల్లా తీరప్రాంత రైతాంగానికి ఆక్వాసాగు ఒక వ్యసనంగా మారిపోయింది. ఇన్నేళ్లలో రొయ్యలలోనూ స్కాంపీ, టైగర్ అంటూ ఎన్నోరకాల సాగు విధానాలు వచ్చాయి. ఆక్వాలో ఒడిదుడుకులు కూడా వచ్చాయి. కోట్లు సంపాదించిన వాళ్లున్నారు. పోగొట్టుకున్న వాళ్ళు కూడా వున్నారు. అయితే గత అయిదారేళ్లుగా వెనామీ సాగు ఆక్వా రైతాంగానికి ఆశాదీపంగా ఉండింది. వెనామీ సాగును గ్యారంటీ అని నమ్మేవాళ్లు. పెద్దగా ఆదాయాలు రాకున్నా నష్టాలుండవని భావించారు. జిల్లాలోని కావలి, బోగోలు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, టి.పి.గూడూరు, ముత్తుకూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో వేలఎకరాలలో సాగు చేసారు. వెనామీ సాగు తొలి రెండు, మూడేళ్లలో మంచి లాభాలనే తెచ్చిపెట్టింది. ఒక్కో ఏడాదైతే జిల్లాకు రొయ్యల ద్వారా 500కోట్లకు పైగా రాబడి వచ్చింది. ఈ వెనామీ లాభాల వల్లే ఆక్వాగుంటల లీజులు ఎకరాకు 5వేల నుండి 80వేల రూపాయల దాకా పెరిగాయి.

ఆక్వా రైతుకు అండగా నిలిచిన వెనామీ సాగులో గత రెండేళ్లుగా కష్టాలు, నష్టాలు తప్ప ఆదాయాలుండడం లేదు. వర్షాభావ పరిస్థితులతో పాటు, నకిలీసీడ్ వంటి సమస్యలు కూడా ఆక్వారైతు పాలిట శాపంగా మారాయి. ఎవరూ ధైర్యం చేసి వెనామీ వేయడం లేదు. ఎవరన్నా మొండిగా వేసినా మధ్యలోనే వైరస్ వచ్చి గుంటలకు గుంటలే లేచిపోతున్నాయి. గత రెండేళ్లుగా వెనామీ సాగు చేసి దెబ్బతిన్న వాళ్లే ఎక్కువ. లాభపడినవాళ్లు చాలా తక్కువ. జిల్లాలో అటు రియల్‌ఎస్టేట్ ఆగిపోయింది. ఇటు ఆక్వాలోనూ ఆదాయాలు లేవు. దీంతో జిల్లాలో ఆర్థిక వ్యవహారాలే బాగా స్థంభించిపోతున్నాయి.

# ఎన్నిసార్లు చెప్పినా అంతేనా?

- మేయర్, కమిషనర్‌లు పట్టించుకోరా?


ఐల్యాండ్ చుట్టూ అంటించిన వాల్‌పోస్టర్లు

నెల్లూరులో ఎక్కడపడితే అక్కడ వాల్‌పోస్టర్లు అంటించే సంస్కృతి ఎక్కువగా వుంది. అది ఇల్లా, ఆఫీసా, ఆలయమా, విద్యాలయమా అని చూడరు. కొందరు కనపడిన గోడకల్లా వాల్‌పోస్టర్లు అంటించి వాటిని ఖరాబు చేస్తుంటారు. ఈ వాల్ పోస్టర్ల జాడ్యం మహనీయుల విగ్రహాలను కూడా వదలడం లేదు. నెల్లూరు నగరంలో మినీబైపాస్‌లోనూ, ట్రంకురోడ్డులోనూ మహనీయులు, జాతీయ, రాష్ట్ర నాయకుల విగ్రహాలు, వాటి చుట్టూ ఐలాండ్‌లు వున్నాయి. వివిధ సంఘాల వాళ్ళు, పార్టీల వాళ్లు తమ కరపత్రాలను ఈ ఐలాండ్‌ల చుట్టూ అంటించేస్తున్నారు. ఈ వాల్‌పోస్టర్‌లను అంటించి శిలాఫలకాలను కూడా కప్పేస్తున్నారు. మరీ ముఖ్యంగా ఓ మతం వాళ్లైతే తమ మత ప్రచారానికి సంబంధించిన పోస్టర్‌లను ఎక్కడపడితే అక్కడ అంటించేస్తున్నారు.

ఇటీవల జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన 'నెల్లూరు నెక్స్ట్' రెండో విడత కార్యక్రమంలో కూడా కేంద్రమంత్రి యం.వెంకయ్యనాయుడు సమక్షంలోనే ఈ విషయాన్ని మేయర్, కమిషనర్‌ల దృష్టికి పలువురు తీసుకొచ్చారు. అయినా ఇంతవరకు వారిలో చలనం లేదు. నగరంలో వాల్‌పోస్టర్‌ల సంస్కృతి విచ్చలవిడిగానే వుంది. నగరం మొత్తంమీద ఈ వాల్‌పోస్టర్‌లు అంటించే వాళ్ళు గట్టిగా ఓ పది, పదిహేనుమందే ఉంటారు. వాళ్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తే సరిపోతుంది. మేయర్, కమిషనర్ దీనిపై స్పందించి తగు చర్యలు చేపడితే బాగుంటుంది.


BRAHMAIAH COLLEGE OF ENGINEERING NORTH RAJUPALEM, NELLORE

## బ్రహ్మయ్య కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

Affiliated to JNT University, Anantapur and Approved by AICTE, New Delhi
ఎన్‌హెచ్-5, నార్తురాజుపాలెం, కొడవలూరు మండలం, నెల్లూరు జిల్లా
సెల్: 7207207072, 9642346686, 9963188292 ఫ్యాక్స్: 08622-215218

Courses Offered :

B.TECH
CIVIL - 60
MECH - 60
ECE - 180
EEE - 120
CSE - 60

M.TECH
M.TECH (POWER ELECTRONICS)
M.TECH (MACHINE DESIGN)
M.TECH (COMPUTER SCIENCE ENGINEERING)

M.B.A
MBA - 180

Diploma Courses
CIVIL - 60
MECH - 60

- జిల్లాలోనే ప్రప్రథమంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన గదులలో విద్యాబోధన
- అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన
- చాప్టర్‌వైజ్‌గా జెఎన్‌టియూ తరహాలో పరీక్షల నిర్వహణ
- అత్యాధునిక వసతులతో విశాలమైన ల్యాబొరేటరీ సౌకర్యం
- 24 గంటల డిజిటల్ లైబ్రరీ సదుపాయం
- విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ సదుపాయం
- రుచికరమైన భోజనం కలిగిన మెస్ సదుపాయం
- 24 గంటలు మినరల్ వాటర్ సౌకర్యం
- జిల్లా నలుమూలల నుండి బస్సు సౌకర్యం
- అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య చికిత్స
- అద్భుతమైన ఉపాధి అవకాశాలు
- వైఫై ఇంటర్నెట్ సౌకర్యం
- సువిశాలమైన క్రీడా ప్రాంగణం


G.BRAHMAIAH
Chairman& President

- ఇంటర్‌లో 900 పైన మార్కులు వచ్చి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కలిగిన విద్యార్థులకు బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కళాశాలలో 4 సం॥లు హాస్టల్‌లో ఉచిత భోజన సదుపాయం కలదు.
- హాస్టల్‌లో చేరకుండా ఇంటి వద్ద నుండి వచ్చు విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
- ఎంసెట్‌లో ర్యాంకు వచ్చిన విద్యార్థులకు (ఫీజు రీఎంబర్స్‌మెంట్ అర్హత ఉన్న విద్యార్థులు) ఏవిధమైన ఫీజులు లేవు. నేరుగా వచ్చి కాలేజీలో చేరవచ్చును.
- హాస్టల్‌లో ఉండు విద్యార్థులకు సంవత్సరానికి 25000/- రూపాయలు మాత్రమే
- మొదటి సం॥ విద్యార్థులకు, బస్సు తిరుగు రూట్లలో ఎక్కడనుండైనా సం॥ రూ.6000/-లు మాత్రమే.
- మేనేజ్‌మెంట్ విద్యార్థులు నేరుగా సంప్రదించి తగిన రాయితీలు పొందవచ్చును.


Dr.K.Subrahmanyam
M.Tech., P.hd
PRINCIPAL
Brahmiah College Of Engg.

PGECET CODE : BCEN 1
EAMCET/ECET/ICET/POLYCET CODE : BCEN



# నెల్లూరు కబుర్లు

## ఆదాల ఓటమిపై బాధపడ్డ బాబు

మొన్నటి ఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ నుండి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఓడిపోవడం తనను బాగా బాధపెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబే చెప్పారు. వారం క్రితం విజయవాడలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో బాధను వ్యక్తం చేయడం గమనార్హం. లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీలలో ఇంకో అసెంబ్లీలో టిడిపి గెలిచివున్నా ఎంపీగా ఆదాల గెలిచి ఉండేవాడని అభిప్రాయపడ్డారు. చంద్రబాబుకు అసలు విషయం అర్ధమైనట్లు లేదు... ఆదాల ఓటమికి పరోక్ష కారకుడు చంద్రబాబు! ఆత్మకూరు, నెల్లూరురూరల్ సీట్లే ఆదాల ఓటమికి ప్రధానకారణం. ఇక్కడ అభ్యర్థులను మార్చాలని ఆదాల ఎంత మొత్తుకున్నా చంద్రబాబు ఆరోజు విన్నాడా?

## ఒక నెల విరామం



ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్న నిబంధనను ఆగష్టు 1 నుండి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రోడ్డు ప్రమాదాలలో బైక్‌లు తోలేవాళ్లు తలకు గాయాలు కావడం వల్లే చనిపోతున్నారు. కనీసం హెల్మెట్ వుంటే గాయాలైనా ప్రాణాలతో బయటపడవచ్చు. మెట్రో పాలిటిన్ నగరాలలో ఈ నిబంధన అమలులోవుంది. ఈ నెల 1 నుండి హెల్మెట్‌ను పెట్టుకోవడం తప్పనిసరి చేయాలని నిర్ణయించి ప్రభుత్వం ఈమేరకు అన్ని జిల్లాల పోలీసులను ఆదేశించింది. హెల్మెట్ గురించి బాగా ప్రచారం చేయడంతో ద్విచక్రవాహనదారులు చాలావరకు హెల్మెట్లు కొనిపెట్టారు. ఆటోమొబైల్ షాపులు, ఇతర అంగళ్లలో కూడా హెల్మెట్లు అమ్మసాగారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రభుత్వం ఒక నెల వెసులుబాటు కల్పిస్తూ ఆగష్టు1 నుండి హెల్మెట్ నిబంధనను ఖచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించింది.

## సెకండ్ సమ్మర్

మొన్న నాలుగురోజులు ఆకాశం మబ్బులు పట్టి వాతావరణం చల్లబడింది. నాలుగు చినుకులు కూడా పడ్డాయి. దీంతో అందరూ సమ్మర్ వెళ్లిపోయిందని సంబర పడ్డారు. ఆ సంబరం నాలుగురోజులకే పరిమితమైంది. జిల్లాలో మళ్లీ ఎండలు అదరగొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల దాకా ఉంటున్నాయి. ఉక్కపోతకు జనం విలవిల్లాడుతున్నారు. నాలుగు చినుకులు పడితే తర్వాత కాసే ఎండలు ఇంకా సెగలు పుట్టిస్తున్నాయి. జిల్లాలో ఎండలను చూస్తుంటే రెండో వేసవికాలం మొదలైనట్లుగానే వుంది.

## ట్రైనీ కలెక్టర్‌గా సందీప్‌కుమార్

జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా సందీప్‌కుమార్ గత నెల 27న బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన తొలుత కలెక్టరేట్‌లో వున్న జాయింట్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్‌ను కలుసుకున్నారు. అనంతరం, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.జానకిని గౌరవ పూర్వకంగా కలుసుకుని, జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కాగా, ట్రైనీ కలెక్టర్‌గా సందీప్‌కుమార్ ఆరు నెలల పాటు వివిధ శాఖల్లో శిక్షణ పొందుతారని తెలుస్తోంది.

## వికలాంగులకు కోటంరెడ్డి చేయూత



ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే గ్రాంట్ క్రింద రూపాయి రాకపోయినా నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాత్రం తన తంటాలు తాను పడుతూ తనను గెలిపించిన రూరల్ నియోజకవర్గ ప్రజల పట్ల కొన్ని బాధ్యతలు నెరవేరుస్తున్నాడు. ఈ ప్రయత్నంలోనే కొంతమంది వికలాంగులకు తనవంతు సహకారం అందించారు. ఇటీవల తన కార్యాలయంలోనే రెండురోజుల్లో 17మంది వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సర్టిఫికేట్ల కోసం, ఆసరానిచ్చే ఉపకరణాల కోసం వికలాంగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, వికలాంగుల సంస్థకు చెందిన అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వీటిని సమకూర్చాలన్నారు. తాను కూడా వికలాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి ట్రైసైకిళ్లను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, వైకాపా నాయకులు గుండాల మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసి రత్నమ్మ పాల్గొన్నారు.

## జిల్లాకు కొత్త వెబ్‌సైట్

నెల్లూరుజిల్లాకు నూతన ఆధీకృత వెబ్‌సైట్ www.nellore.ap.gov.inను రూపొందించినట్లు సిపిఓ వెంకయ్య తెలిపారు. సోమవారం ముఖ్య ప్రణాళిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు వెబ్‌సైట్‌ను ఎన్‌ఐసీ ద్వారా రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో పొందు పరిచినట్లు తెలిపారు. హైదరాబాద్ ఐటి విభాగానికి సంబంధించిన అధికారి ప్రవీణ్ వెబ్‌సైట్‌పై శిక్షణ ఇచ్చారు. నూతన వెబ్‌సైట్ జూలై 15వ తేదీ లోపు పూర్తి అవుతుందని తెలిపారు.

## బ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

2015 పదో తరగతి పరీక్షా ఫలితాలలో గ్రేడ్ బి2 అంతకుపై గ్రేడ్ సాధించి ఉత్తీర్ణులైన బీద బ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ తదితర కోర్సులలో చేరడానికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంగవల్లి వెంకట్ తెలిపారని, జిల్లాలోని పేద బ్రాహ్మణ విద్యార్థులు 'భారతీ స్కీం ఫర్ ఎడ్యుకేషన్ ఆఫ్టర్ ఎస్సెస్సీ' పథకం క్రింద జూలై 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని బ్రాహ్మణ మహాసభ జిల్లా అధ్యక్షులు రాళ్లపల్లి రామసుబ్బారావు ఒక ప్రకటనలో కోరుతున్నారు.

## అక్రిడేషన్‌ల గడువు పొడిగింపు

జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు 2013–14 సంవత్సరాలకు మంజూరు చేసిన అక్రిడేషన్స్, బస్‌పాసుల సౌకర్యాన్ని జూలై 1వ తేదీ నుండి ఆగష్టు 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు నేరుగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లి తమ బస్ పాసులను రెన్యూవల్ చేసుకోవచ్చని తెలిపారు.

## ఆ కొంచెం రోడ్డును చూడండి

నెల్లూరు నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చివరి మూడేళ్లలో రోడ్డు పనులు బాగానే జరిగాయి. చాలావరకు ట్రంకురోడ్డు విస్తరణ జరిగింది. అయ్యప్పగుడి జాతీయ రహదారి నుండి శబరి శ్రీరామక్షేత్రం వరకు కొత్తగా రోడ్డు వేయడం, రోడ్డును విస్తరించడం చేసారు. ఇంతవరకు బాగానేవుంది. బొల్లినేని ఆసుపత్రి నుండి సమీపంలోని ఇన్‌కంటాక్స్ ఆఫీసు వరకు రోడ్డు దారుణంగా వుంది. చాలా కాలంగా ఈ రోడ్డు ఇలానే వుంది. దీనిని బాగు చేయడానికి పెద్ద బడ్జెట్ కూడా కాదు. కాని ఉన్నతాధికారుల కంట్లో ఈ రోడ్డు పడకపోవడం శోచనీయం. అలాగే మద్రాసుబస్టాండ్ వద్ద కూడా కొంత దూరం రోడ్డు పాడైపోయివుంది. 24గంటలూ భారీ ట్రాఫిక్ ఉండే రోడ్డు ఇది. ఈ రోడ్డు మరమ్మత్తులకు అధికారులు చొరవ చూపాలి.

## డాక్టర్లకు ముసవ్వీర్ శుభాకాంక్షలు



జూలై 1వ తేదీ డాక్టర్స్ డే సందర్భంగా నెల్లూరు జెండావీధికి చెందిన స్వర్ణకారుడు డాక్టర్ షేక్ ముసవ్వీర్ వెండి సూక్ష్మ స్టెతస్కోపుతో డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కనిపించే దేవుళ్లు అయిన డాక్టర్స్‌డేను పురస్కరించుకుని 700మి.గ్రా వెండితో స్టెతస్కోపు, డాక్టర్ సింబల్, జాతీయ జెండాను తయారు చేసాడు. దీని ఎత్తు 9సెం.మీ. వెడల్పు 2సెం.మీ అని, దీనిని తయారు చేయడానికి ఒక్కరోజు పట్టిందని ముసవ్వీర్ తెలిపాడు.

## అంతర్జాతీయ స్పెల్‌బీకి రత్నాలు

గత ఏప్రిల్ నెలలో నిర్వహించిన అంతర్జాతీయ 'స్పెల్‌బీ' పరీక్షల్లో నెల్లూరు వేదాయపాళెంలోని కిషోర్స్ రత్నం హైస్కూల్ విద్యార్థులు 16మంది ఎంపికయ్యారని జిఎం రామ్మూర్తినాయుడు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాలలో డైరెక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్ అభినందనలు తెలియజేశారు.

## వడ్డీ వ్యాపారులకు పండుగ

జిల్లాలో మద్యం షాపుల టెండర్ల పుణ్యమా అని వడ్డీ వ్యాపారుల పంట పండింది. టెండర్లు వేయడానికి మద్యం వ్యాపారులకు పెద్దమొత్తంలో నగదు కావాలి. ముఖ్యంగా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వేయడానికి, నిర్ణీత మొత్తంలో డిడిలు తీయడానికి డబ్బులు కావాలి. ఎంతటి వ్యాపారుడికైనా అప్పటికప్పుడు డబ్బు దొరకదు. కాబట్టి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిందే! లాటరీలో షాపులు రాకుంటే కట్టిన డబ్బులు ఎలాగూ వస్తాయి కాబట్టి చాలామంది వ్యాపారులు వందకు 5రూపాయల వడ్డీ క్రింద అప్పులు తీసుకుని టెండర్లు వేసారు. దరఖాస్తులకు ఆఖరి రోజు, ఆ ముందురోజునే నెల్లూరులో 5 రూపాయల వడ్డీకి కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది.

## వీనుల విందుగా అన్నమాచార్య సంకీర్తనా గానామృతం





నెల్లూరు టౌన్‌హాల్లో ఆదివారం సాయంత్రం త్యాగరాజ సాంస్కృతిక సభ ఆధ్వర్యంలో శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనాగానామృతం వీనుల విందుగా సాగింది. గురుకృప సంగీత విద్యాలయం అధినేత్రి ఏ.లక్ష్మీప్రసన్న శిష్యురాండ్రు అంజన, అనూష, తేజశ్వి, కృష్ణరంజని, కృష్ణవేణి, శ్రీరాగ, జ్ఞానశ్రీ, హంసినీలు ఆలపించిన అన్నమాచార్యుల కీర్తనలకు ప్రేక్షకులు భక్తిపారవశ్యులయ్యారు. వాయిద్య సహకారాన్ని వయోలిన్ లోకేష్‌బాబు, వీణ హేమలక్ష్మి, మృదంగం శాంతికళాధర్, తబల శాంతికుమార్, కీబోర్డు సురభి సంగీత్‌సౌరబ్‌లు అందించారు. ముఖ్యఅతిథులుగా జిల్లా ఎస్పీ డాక్టర్ గజరావు భూపాల్, కావలి వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మెన్ దేవరాల సుబ్రహ్మణ్యం, ఆదిశంకర కళాశాల డైరెక్టర్ కృష్ణకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత గురువులు దేవసేన, రమాదేవి, పద్మాచక్రవర్తి, యనమండ్ర నాగదేవిప్రసాద్, బివి నరసింహం, నలుబోలు బలరామయ్య నాయుడు, కళాంజలి అనంత్, బెనర్జీ, సురభి గాయత్రి తదితరులు పాల్గొన్నారు. వ్యాఖ్యానం మాచవోలు భాస్కరశర్మ నిర్వహించారు.

## దాతలకు పురస్కారాలు



నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న విద్యార్థులకు పౌష్టికాహారం, మినరల్ వాటర్‌ను అందజేసిన దాతలకు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పురస్కారాలను అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసకుమార్, బాసం శేషగిరిరావు మాట్లాడుతూ అసోసియేషన్‌కు చెందిన 80మంది సభ్యులు ప్రతిరోజూ 900మంది క్రీడాకారులకు పౌష్టికాహారంతో పాటు 20క్యాన్ల మినరల్ వాటర్‌ను అందజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యపన్నుల శాఖ డిప్యూటికమిషనర్ రాజశేఖర్‌బాబు, కార్పొరేటర్ మేకల రజని, అసోసియేషన్ కోశాధికారి నారాయణరావు, డాక్టర్ సుందరరామిరెడ్డి, నిర్మల నరశింహారెడ్డి, వీరిశెట్టి హజరత్‌బాబు, ఎస్.రాఘవేంద్రషెట్టి, నలుబోలు బలరామయ్యనాయుడు, కిలారి తిరుపతినాయుడు, డాక్టర్ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ఇసుక రవాణా ప్రక్రియ సమర్థవంతంగా, సక్రమంగా అమలు చేసేందుకు ఆయా రీచ్‌ల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి యం. జానకి పేర్కొన్నారు.

సోమవారం కలెక్టర్ ఛాంబర్లో ఇసుక రీచ్‌ల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో 35రీచ్‌లు వుండగా అందులో 30రీచ్‌లలో ఇసుక రవాణా ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇసుకరీచ్‌లన్నింటిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు ఎలక్ట్రిఫికేన్ కనెక్షన్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 29షెడ్లు మంజూరుకాగా అందులో 19షెడ్లు పూర్తయ్యాయని మిగిలిన షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇసుకరీచ్‌ల వద్ద అక్రమ ఇసుక రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలో నెలలో 1నుండి 10వరకు మండల తహశీల్దార్లు, 11 నుండి 20వరకు యం.పి.డి.ఓ.లు మరియు 21 నుండి 31వరకు ఆర్‌డిఓలు వారి పరిధిలోని ఇసుకరీచ్ వద్ద జరుగు ఇసుక రవాణా ప్రక్రియపై తనిఖీలు నిర్వహించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టోరేజ్ చేసేందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇసుకరీచ్‌లు వద్ద ఓవర్‌లోడ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలో పోలీస్, రెవెన్యూ, డిఆర్‌డిఏ మరియు పంచాయితీరాజ్ అధికారుల సమన్వయంతో అవసరమైన తనిఖీలు నిర్వహించి సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుకరీచ్‌ల వద్ద సాంకేతిక సూపర్‌వైజర్‌తో రోడ్డు మార్గాన వచ్చే ప్రతి ఇసుక రవాణాకు సంబంధించిన వాహనాలు స్పష్టంగా సిసి కెమెరాలో కనబడే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గజరావు భూపాల్, డిఆర్‌డిఏ పి.డి చంద్రమౌళి, ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట ఆర్‌డిఓలు ఎస్.వి.రమణ, రవీంద్ర బాబు, బాబయ్యా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ రామిరెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్యా, ఇంజనీరింగ్ అధికారులు మహేశ్వరరావు యం.వెంకటేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జితేంద్రకు ఘనంగా వీడ్కోలు



జిల్లా పరిషత్ సిఇఓగా పనిచేస్తూ రాజకీయ కారణాలతో విజయనగరం జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీ అయిన జితేంద్రకు జూన్ 27వ తేదీన నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో వీడ్కోలు అభినందన సభ ఏర్పాటు చేసారు. జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సిఇఓగా జితేంద్ర పనితీరును ప్రశంసిస్తూ ఆయన బదిలీ పట్ల బాధపడ్డారు. ఆయన ఇంకొంత కాలం ఇక్కడే ఉండుంటే ఇంకా ఎన్నో మంచి పనులు చేసుండేవాళ్లమని చెప్పుకొచ్చారు. జితేంద్రతో తమ పరిచయాలను, ఆయన మంచి మనసును గుర్తు చేసుకుంటూ పలువురు ఉద్యోగులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మంత్రి ఓఎస్‌డి సి. హెచ్. పెంచలరెడ్డి, ఇన్‌ఛార్జ్ సిఇఓ చంద్రమౌళి, డిఇఓ ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ రామిరెడ్డి, సర్వశిక్ష అభియాన్ పిఓ కోదండరామిరెడ్డి, ఎంపిడిఓలు, ఉద్యోగులు పాల్గొని జితేంద్రను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి పంపారు.

# రోటరీ సేవలు ఎంతో ఉత్తమం



ప్రపంచ వ్యాప్తంగా రోటరీ అందిస్తున్న సేవలు అభినందనీయమని, నెల్లూరు రోటరీ క్లబ్ ఏర్పడినప్పటి నుంచి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ పివివిఎస్ మూర్తి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు రోటరీక్లబ్ ఆడిటోరియంలో క్లబ్ నెల్లూరు కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నగరపాలక సంస్థ ప్రజలకోసం చేపట్టే సామాజిక పథకాలు, సేవాకార్యక్రమాలకు రోటరీ క్లబ్ సభ్యులు సహకారమందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన కె.ప్రతాప్‌కుమార్, బి.వెంకటేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ రోటరీక్లబ్ సభ్యులందరి సహకారంతో యువచైతన్య కార్యక్రమాలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రగతి ఛారిటీస్ సంస్థకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ పూర్వ అధ్యక్షుడు కె.వి.సుబ్రహ్మణ్యం, పూర్వకార్యదర్శి ఎస్.విజయ రామిరెడ్డి, మాజీగవర్నర్ భరత్‌కుమార్‌రెడ్డి, ఎస్.రాఘువేంద్రషెట్టి, కొండా శేఖర్‌రెడ్డి, జివికె బాబు, కొండా బలరామిరెడ్డి, కె.వి.చలమయ్య, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.



# శ్రీసిటీలో థాయ్‌లాండ్ బృందం

థాయ్‌లాండ్ దేశానికి చెందిన యూనివర్శిటీ ఆఫ్ థాయ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (యుటిసిసి) సభ్యుల బృందం జూన్ 26న శ్రీసిటీని సందర్శించింది. ఆ దేశ పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన అంతర్జాతీయ పారిశ్రామిక ఆర్థిక మండలి డైరెక్టర్ వెరాసక్ సప్రాసెర్ట్ నేతృత్వంలో పది మంది ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఇక్కడి మౌలిక వసతులు, విధానాల గురించి సంపూర్ణ అధ్యయనం చేయడమే తమ పర్యటన ముఖ్య ఉద్దేశ్యంగా థాయ్ బృందం తెలిపింది.

శ్రీసిటి ఎండీ రవీంద్రసన్నారెడ్డి వీరికి స్వాగతం పలికి శ్రీసిటీ ప్రగతి, మౌలిక వసతులతో పాటు పెట్టుబడిదారులకు తాము అందించే సహాయసహకారాలు, ప్రోత్సాహాల గురించి వివరించారు. శ్రీసిటీలోని పారిశ్రామిక అనుకూల వాతావరణం, మౌలిక వసతుల పట్ల ఆకర్షితులైన వెరాసక్ సప్రాసెర్ట్ ఇంత చక్కని మెగా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసిన యాజమాన్యానికి అభినందలు తెలిపారు.





# ధర్మాన్ని పరిరక్షిస్తే.. ధర్మమే మనల్ని రక్షిస్తుంది

- శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఉద్బోధ



ధర్మాన్ని ఎల్లవేళలా మనం పరిరక్షించుకోవాలని, 'ధర్మో రక్షతి రక్షిత:' అన్నట్లుగా, ధర్మాన్ని మనం పరిరక్షిస్తే.. ధర్మమే మనల్ని రక్షిస్తుందని కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ భక్తులకు ఉద్బోధించారు. నెల్లూరు, మూలాపేటలో వున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మూలస్థానేశ్వరాలయాన్ని స్వామీజీ ఇటీవల దర్శించుకుని మూలవర్లకు స్వయంగా క్షీరాభిషేకం, మధు, గంధ, పన్నీరు అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, కాశీలో విశ్వేశ్వరస్వామి వలెనే, ఇక్కడ మూలస్థానేశ్వరుడు కూడా స్వయంభువుగా వెలిశారన్నారు. ఆలయాలను అందరూ పరిశుభ్రంగా వుంచుకోవాలని, భక్తులు కూడా అందుకు సహకరించాలని స్వామీజీ ఈ సందర్భంగా సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆలయాలకు క్రమం తప్పకుండా తీసుకువస్తుండాలని, అలా చేయడం ద్వారా చిన్నతనం నుంచి బాలలు సద్భావనలతో, సత్ప్రవర్తనతో ఎదుగుతారని అన్నారు. కాగా, నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసి శ్రీ విజయేంద్రసరస్వతి స్వామీజీవారి ఆశీస్సులను అందుకున్నారు. తొలుత, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ వేగూరు రవీంద్రరెడ్డి, జొన్నవాడ దేవస్థానం సహాయ కమిషనర్ శివకుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధనరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీరామ కవచం కోటేశ్వరశర్మ, బాలాజీశర్మ, శ్రీశైలం భార్గవశర్మలు శ్రీ విజయేంద్రసరస్వతికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు రూప్‌కుమార్‌యాదవ్, గోగుల నాగరాజుతో పాటు, మూలాపేటలో వున్న శంకరమఠం మేనేజర్ కొర్రపాటి నందకిషోర్, ఉషాకుమారి తదితరులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.



# గూడూరు డివిజన్ వార్తలు

## డిఆర్‌డబ్ల్యూ కళాశాలకు
## ఉన్నత ప్రమాణాలతోనే గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సిఆర్ రెడ్డి

గూడూరు డిఆర్‌డబ్ల్యూ కళాశాలలోని ఉన్నత ప్రమాణాలే న్యాక్ 'ఏ'గ్రేడ్ రావడానికి దోహదపడ్డాయని ఆ కళాశాల అధ్యక్షుడు ఎ.రవికుమార్‌రెడ్డి అన్నారు. ఇటీవల కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాక్ బృందం ఈ ఏడాది మార్చిలో తమ కళాశాలలో పర్యటించిందన్నారు. సమిష్టి కృషితోనే 'ఏ' గ్రేడ్ సాధ్యమైందన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రత్యేకాధికారి డాక్టర్ మెహర్మణి, ప్రిన్సిపాల్ శ్యామలమ్మ, కరస్పాండెంట్ డాక్టర్ సిఆర్‌రెడ్డి, కోశాధికారి జీడిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ దేవసేన, ప్రక్కన కమిషనర్ ప్రమీల

## డోర్ నెంబర్ల క్రమబద్ధీకరణ

గూడూరు పట్టణంలో డోర్ నెంబర్లు క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఈ అంశాన్ని గతంలో జరిగిన కౌన్సిల్ ప్రతిపాదించగా ఎలా క్రమబద్ధీకరించాలో కౌన్సిలర్లకు వివరించాలని తీర్మానించారు. దీంతో ఇటీవల పురపాలక సంఘ కార్యాలయంలో జీఐఎస్ మ్యాపింగ్‌కు సంబంధించిన సంఘముద్ర ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జున వివరించారు. వార్డుల్లోని గృహాలను బట్టి ఒకటి లేదా రెండు ప్రాంతాలుగా విభజించి పాత నంబర్ల స్థానంలో కొత్తవి ఇస్తామన్నారు. వార్డుల్లో ఖాళీగా ఉన్న స్థలాలకు కూడా నంబర్లు కేటాయించడం జరుగుతుందని, తర్వాత ఇళ్లు నిర్మిస్తే అదే నెంబర్లు వర్తిస్తాయన్నారు. పలువురు కౌన్సిలర్లు వారికున్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన, కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల దాహార్తి తీర్చండి


ఆర్డీవో రవీందర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావిజ్ఞప్తుల దినంలో సమస్యలు పరిష్కరించాలని పలువురు అర్జీలు అందజేశారు. తిప్పగుంటపాలెం గిరిజన కాలనీలో తాగునీరు రావడంలేదని గ్రామస్థులు నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, వైకాపా నాయకులు ఆర్డీవో రవీందర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చిందిగాని, నేటికీ స్థలాలు చూపించలేదని తెలిపారు. మండలంలో దరఖాస్తు చేసిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవయ్యనాయుడు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ఓ పెట్రోల్‌బంకులో పెట్రోల్ కొలతల్లో తేడాలు ఉంటున్నాయని, ఫలితంగా ప్రజలు మోసపోతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ మైనార్టీసెల్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాజుద్దీన్ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఇంకా డివిజన్‌లో పలువురు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.

## నెల్‌క్యాస్ట్ ఆధ్వర్యంలో
# బ్యాగులు, నోటుబుక్స్ పంపిణీ


విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న యుల్.ఆడిటర్స్ మరియు నెల్‌క్యాస్ట్ యాజమాన్యం

గూడూరు నెల్‌క్యాస్ట్ లిమిటెడ్ యాజమాన్యం తరపున దివిపాళెం పంచాయతీలోని చవటపాలెం, అడవికాలనీ, చిల్లకూరులోని అర్ఫనేజ్ స్కూల్ విద్యార్థులకు సుమారు 725బ్యాగులు, స్టీలు ప్లేట్లు, గ్లాసులు, జామిట్రీ బాక్సులు పలకలు 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా యుల్ ఆడిటర్స్ అయిన జి.రామనాథన్, నవీన్ కర్రి, బి.వి.శంకరనారాయణ వారి ద్వారా నెల్‌క్యాస్ట్ యాజమాన్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరూ కష్టపడి బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నెల్‌క్యాస్ట్ జనరల్ మేనేజర్ అడ్మినిస్ట్రేషన్ ఎన్.ఎస్.రెడ్డి, జనరల్‌మేనేజర్ ఫైనాన్స్ దువ్వూరు రవీంద్రనాథ్‌రెడ్డి, కంపెనీ పిఆర్‌ఓ ఆనిమెళ్ళ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ యన్.శ్రీనివాసమూర్తి, మేనేజర్లు రామ్మోహన్‌రావు, డి.దామోదర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి యం.దిలీప్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు పురంధర్‌రాజు, ఉపాధ్యాయులు బాబు, బలరామయ్య, రేవతికుమారి, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారుడికి శిరస్త్రాణం తప్పనిసరి



శిరస్త్రాణం ధరించాలని ర్యాలీ చేస్తున్న గూడూరు పోలీసులు

ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి వాహనం నడపాలని గూడూరు డిఎస్పీ బాదేవల్లి శ్రీనివాస్ అన్నారు. గూడూరు పట్టణంలోని గడియారపు స్థంభం వద్ద ఇటీవల హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు పోలీసులు చైతన్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదాలు జరిగితే, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందన్నారు. డివిజన్‌లోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో పోలీసులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, నిబంధనలు పాటించకపోతే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ సిఐలు సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎస్సై బాబి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ మృతులపై ఆరా

గూడూరు మండలంలో వడ దెబ్బకు మృతి చెందిన వారి వివరాల నివేదికపై గూడూరు తహశీల్దార్ సి.వెంకటనారాయణమ్మతో గ్రామీణ ఎస్సై జగన్‌మోహన్ రావు సమీక్షించారు. వేసవికాలంలో వడదెబ్బకు తట్టుకోలేక అస్వస్థకు గురై మృతిచెందిన వారి వివరాల జాబితాను రెవెన్యూ ఉన్నతాధికారులకు పంపారు. ఇందులో ఏడుగురు మృతుల వివరాలు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో భూసమస్యల కారణంగా వివాదాలు చోటుచేసుకుంటున్నాయని, తక్షణం వాటికి సంబంధించిన హద్దుల వివాదాలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్ వర్ధన్, విఆర్‌వోలు నాగార్జునరెడ్డి, వెంకటేశ్వర్‌రాజు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ పంకాలు

గూడూరు పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు ఇన్నర్‌వీల్ క్లబ్ వారోత్సవాల్లో భాగంగా ఇటీవల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజాకు పది ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పంకాలు లేవని చికిత్స పొందుతున్న రోగులు ఇబ్బందులు పడుతున్నారని క్లబ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై స్పందించి 10ఫ్యాన్‌లు అందజేశారన్నారు. క్లబ్ సభ్యులు డాక్టర్ సి.రోహిణి 9పంకాలను ఇవ్వగా సౌందర్యమ్మ మరో పంకాను ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మిరెడ్డి మైథిలి, లక్ష్మి, ప్రభ, జీవని, సులక్ష్మి, లక్ష్మి, రేణుక, కె.సీతారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆర్‌ఎంపిలను గుర్తించండి

జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 11వ వార్షికోత్సవం జూన్ 28వ తేదీ నెల్లూరులోని భవానీ రెసిడెన్సీ సమావేశ మందిరం నందు జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.గణపతిరావు, ప్రధాన కార్యదర్శి యం.సలీం, కోశాధికారి రాధాకృష్ణయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రవిచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, ఆరోగ్య విద్యాబోధనాధికారి ఎల్.జోసెఫ్, స్వచ్ఛంధ సంస్థల జిల్లా అధ్యక్షులు ఈవివిఎస్ నాయుడు, డాక్టర్ వెంకటేశ్వర్ప్రసన్న, డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ భరత్‌కుమార్ తదితరులు పాల్గొని గ్రామాలలో ఆర్‌ఎంపిలు అందిస్తున్న వైద్యసేవలు గురించి వివరించారు. ఆర్‌ఎంపిలకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని సమావేశంలో కోరారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తులు

భారత ప్రభుత్వం, హోంమంత్రిత్వ శాఖ ప్రతి ఏడాది వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన వారికి అందజేసే పద్మ అవార్డ్స్-2016కి గాను ప్రతిపాదనలు ఆహ్వానించినట్లు సెట్నెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ రంగాల్లో రాణించిన వారు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిర్ణీత దరఖాస్తు ఫారములో వారిసేవా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను రెండుపేజీలకు లేదా 800 పదాలకు మించకుండా ఉండాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5గంటల లోపు జిల్లా యువజన సంక్షేమ కార్యాలయం, ఏకెనగర్ పోస్టు ఆఫీస్‌రోడ్డు, నెల్లూరు చిరునామాకు అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 0861-2328581 నెంబరులో సంప్రదించాలన్నారు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో పెరుగుదలకు బాగా కృషి చేస్తారు. ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. కొనుగోలు దారులను ఆకట్టుకుంటారు. స్థిరాస్తుల క్రయవిక్రయావకాశాలు లభిస్తాయి. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభించగలవు. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించగలవు. సొంత పనులకు ఆటంకాలు కలుగవచ్చును. అనుకోని అదనపు ఖర్చులుంటాయి.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వృత్తి వ్యాపారాలలో మార్పులు జరిపి ఆదాయం పెరుగుదలకు కృషి చేస్తారు. పొదుపు పథకాలలో భాగస్వాములు కాగలరు. ఆర్థికాభివృద్ధి అవకాశాలు లభించగలవు. చేపట్టిన పనులందు టెన్షన్ ఎక్కువగా ఉండినా సవ్యంగానే సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు సంప్రదింపులుంటాయి. ఉద్యోగావకాశాలు లభించగలవు. ఆరోగ్యం బాగుంటుంది.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వ్యాపార రంగాలలో పోటీ పెరగడం, మంచి వ్యాపార అవకాశాలు చేజారడం, సామాన్య ఆదాయం ఈ వారం విశేషాలు. అదనపు ఖర్చులున్నా ఇబ్బందులుండకపోవచ్చును. చేపట్టిన పనులు ఆలస్యం కావడం, మార్పులుండటం జరుగుతుంది. ప్రభుత్వపరంగా అనుమతులు ఆలస్యం కావడం, బంధువర్గం నుండి అనారోగ్యవార్తలు వినడం జరగగలదు.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

పన్నులు, చెల్లింపులు సకాలంలో చెల్లిస్తారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి, ఆదాయం బాగుంటుంది. సభలు, మీటింగులలో ప్రాముఖ్యత, గుర్తింపు బాగుంటుంది. ముఖ్యపత్రాలు అందుతాయి. శుభవార్తలు వింటారు. అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి. మిత్రుల సహకారం బాగుంటుంది. షేర్లు పెట్టుబడుల మీద లాభాలుంటాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 03.07.2015 నుండి
తేది. 09.07.2015 వరకు

ఈ వారం మీనంలో కేతువు, వృషభంలో బుధుడు, మిధునంలో రవి కుజ బుధులు, కర్కాటకంలో గురువు, శుక్రుడు, 5తేది నుండి సింహంలో శుక్రుడు, కన్యలో రాహువు, వృశ్చికంలో శని, మకర కుంభ మీనంలో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము:

ముహూర్తములు లేవు

### అధికాషాఢ మాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 03 | శుక్ర | పాడ్యమి | ఉ॥గం.6.50వ॥ |
| | పిదప | విదియ | రా॥గం.5.15వ॥ |
| తేది. 04 | శని | తదియ | రా॥గం.3.19వ॥ |
| తేది. 05 | ఆది | చతుర్థి | రా॥గం.1.05వ॥ |
| తేది. 06 | సోమ | పంచమి | రా॥గం.10.46వ॥ |
| తేది. 07 | మంగళ | షష్ఠి | రా॥గం.8.17వ॥ |
| తేది. 08 | బుధ | సప్తమి | సా॥గం.5.49వ॥ |
| తేది. 09 | గురు | అష్టమి | సా॥గం.3.49వ॥ |

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

కొత్త ఆర్థిక ఒప్పందాలు, వ్యాపార పెట్టుబడులకు నిర్ణయాలు వాయిదా వేసికొనడం మంచిది. ఇతరులు మిమ్మల్ని విమర్శించే అవకాశమున్నది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ఆదాయము సామాన్యం. చేపట్టిన పనులందు ఇబ్బందులను అధిగమిస్తారు. రావలసిన బాకీలు కొంత అందగలవు. కోర్టు కేసులందు అనుకూలత కలదు.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ధ్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఆర్థిక ఇబ్బందులు క్రమంగా సర్దుబాటు కాగలవు. వృత్తివ్యాపారాలలో ప్రోత్సాహం బాగుండి ఆదాయం పెరుగుతుంది. వివాదాలు సర్దుబాటు కాగలవు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు లభించగలవు. కుటుంబ సౌఖ్యము బాగుంటుంది. గృహరిపేర్లుండవచ్చును. కొత్త వస్తువులు సమకూర్చుకుంటారు. ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు లభించగలవు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వృత్తి వ్యాపారాలలో నిలద్రొక్కుకుంటారు. ఆదాయము బాగుండినా ఖర్చులు అదనంగా పైనబడగలవు. చేపట్టిన పనులను లోతుగా ఆలోచించి నిర్వహించండి. స్థిరాస్తుల వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. బిడ్డలకు ఉన్నత విద్యావకాశాలు దొరకడం, శుభకార్యాల నిర్ణయాలు జరుగవచ్చును. బాధ్యతలను స్వయంగా చూచుకొనాలి. సోదర కుటుంబానికి మేలు జరుగుతుంది.


## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

వ్యాపార వర్గాలలో ఆదాయం సరిగా ఉండక నిరుత్సాహపడతారు. వృత్తి జీవనం కలవారికి ప్రోత్సాహం బాగుండి రాబడి స్వల్పంగా పెరుగుతుంది. రావలసిన బాకీలు నిలబడిపోతాయి. జీవిత భాగస్వామితో ఆలోచనలు చేసి కృషిని గూర్చి చర్చించడం మంచిది. చేపట్టిన పనులు ఆలస్యంగా సాగుతాయి. స్థిరాస్తుల లావాదేవీలందు తొందరపడవద్దు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఖర్చులు అధికంగా ఉంటాయి. అయితే ప్రయోజనకరంగా ఉంటాయి. వ్యాపారాలలో కొత్త ఆలోచనలు పథకాలతో ముందుకు సాగుతారు. వృత్తి జీవనం కలవారికి ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగులు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. నిరుద్యోగులకు అవకాశాలు దొరకగలవు. నూతన వస్తువులు సమకూర్చుకొంటారు. మీ మాటకు సలహాలకు విలువ బాగుంటుంది. మీ ఆరోగ్యం బాగుంటుంది.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ముఖ్య విషయాలలో కుటుంబసభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసికొనండి. వృత్తి వ్యాపారాలలో పురోభివృద్ధి, రాబడి పెరుగుతుంది. అదనపు ఖర్చులుండినా ఇబ్బందులుండవు. వస్తువాహన గృహరిపేర్ల ఖర్చులుండవచ్చును. కుటుంబసభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. ఉన్నతవిద్యావకాశాలు అందుకొనగలరు. ఉద్యోగప్రయత్నాలలో అనుకూలత కలదు.

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఆస్తి, భూములకు చెందిన సమస్యలు పరిష్కారానికి రాగలవు. వృత్తి వ్యాపారాలలో ఆదాయవృద్ధి, వ్యాపార ఇబ్బందులు తొలగడం ఉంటుంది. అనుకున్న పనులు సవ్యంగా జరిగిపోతాయి. ఇతరులతో ఉన్న విభేదాలు సర్దుబాటు కాగలవు. బిడ్డల ఉన్నత విద్యావకాశాలు, వివాహాది ప్రయత్నాలు ఫలించవచ్చును. హామీలు ఇవ్వడం, అప్పులివ్వడం చేయకండి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

అధికారులకు అదనపు బాధ్యతలు, స్థానచలనాలుండగలవు. ఉద్యోగ ప్రయత్నాలు చేసేవారికి అనుకూలత బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో క్రమేణా అభివృద్ధి ఆదాయం పెరుగుతుంది. కుటుంబ సౌఖ్యము బాగుంటుంది. టెన్షన్ ఎక్కువగా ఉన్నా అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. ముఖ్యమైన అనుమతులు, పత్రాలు అందుకొంటారు. ముఖ్యపనులు నెరవేరుతాయి.

# చంద్రబాబును కాపాడిన 'టీ' ఛానెల్

శ్రీను గల్పిక

కేసీఆర్ సిఎంగా వున్న తెలంగాణ రాజధాని. అందులో ఆంధ్రా సిఎం చంద్రబాబు ఇల్లు. చంద్రబాబు తన పార్టీ నాయకులు అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరి, పి.నారాయణ, దేవినేని ఉమ, పత్తిపాటి పుల్లారావు, యనమల రామకృష్ణుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలతో సమావేశమై ఉన్నాడు. ఈ 'ఓటు-నోటు' కేసు ఎంతవరకు వచ్చిందో తెలుసుకుందామంటూ యనమల రామకృష్ణుడు టీవీ ఆన్ చేసి 'ఏబిసి' ఛానెల్ పెట్టాడు. ఆ ఛానెల్‌లో అన్నీ తెలుగు దేశంకు అనుకూల వార్తలే వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వివాదంపై కేంద్రం సీరియస్ అయ్యిందని, కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని, హైదరాబాద్‌లో సెక్షన్-8ను అమలు చేయబోతున్నారని, ఓటు-నోటు కేసులో కడిగిన ముత్యంలా బయటపడబోతున్న చంద్రబాబుకు 'ఆంధ్రా హజారే' బిరుదును అధికారికంగా ఇవ్వబోతున్నారని న్యూస్ రీడర్ చదువుకుంటూపోతోంది. అది చూసి అక్కడున్న నాయకులంతా చప్పట్లు కొడుతూ సంతోషం వెలిబుచ్చసాగారు. అప్పుడు చంద్రబాబు కోపంగా...చస్ ఆపండి... ఈ ఛానెల్స్ మన కొంప ముంచేటట్లున్నాయి. మొన్న ఎన్నికల్లో ఆ జగన్‌ను వాళ్ల 'సాక్షి' ఛానెలే ముంచింది. ఎప్పుడు చూడూ... 125 నుండి 135 సీట్లు గ్యారంటీ అని రిపోర్ట్‌లు ఇచ్చారు. అవి చూసి జగన్ ఎలక్షనే చేయడం మానేసాడు. అదే మనకు వరమైందనుకోండి, కాని దాని నుండి మనం గుణపాఠం నేర్చుకోవాలి. ఈ కేసు విషయంలో వాస్తవాలు తెలుసుకోవాలంటే 'టీ' ఛానెల్, సాక్షి ఛానల్ చూడాలంటూ రిమోట్ తీసుకుని 'టీ' ఛానెల్ పెట్టాడు. 'ఓటు-నోటు' కేసులో ముందడుగు పడిందని, టేపులు, ఆడియో, వీడియో అంతా ఒరిజినలేనని ఫోరెన్సిక్ ల్యాబ్ నుండి రిపోర్ట్ వచ్చిందని, రేపో మాపో చంద్రబాబుకు తెలంగాణ ఏసిబి అధికారులు నోటీసులు జారీ చేయబోతున్నారని న్యూస్‌రీడర్ చదివింది. అది విని చంద్రబాబు చూసారా... ఈ టైంలో మన ఛానల్స్ చూస్తే మనకే నష్టం. ఆ ఏబిసి ఛానల్ చూసి పొంగిపోయి ఇక్కడే కూర్చుంటే వెనుక జరిగేది జరిగిపోయేది, ఎట్నో 'టీ' ఛానెల్ చూసి నిజాలు తెలుసుకున్నాం, వెంటనే ఆ గవర్నర్‌కు ఫోన్ చేయండి, సెక్షన్-8 అమలు గురించి కనుక్కోండి అంటూ పత్తిపాటి పుల్లారావును ఆదేశించాడు. అందుకు పుల్లారావు... సార్, సెక్షన్-8 గురించి గవర్నర్ నరసింహన్‌ను ఇంతకుముందే అడిగాము. '8' అంకె వింటేనే ఆయన మండిపోతున్నారు. జ్యోతిష్యపరంగా '8'అంకె ఆయనకు ఇష్టం లేదంటా... '9' ఆయన అదృష్ట సంఖ్యంట... సెక్షన్-9 ఏదన్నా వుంటే అమలు చేస్తానని చెప్పాడని అన్నాడు. ఆ మాటకు చంద్రబాబు... ముందు ఆ గవర్నర్ రాజ్‌భవన్‌లో ఉన్నాడేమో కనుక్కోండి, పోయి కలిసొద్దాం, ఈ కేసును ఆయనకు వదిలొద్దామన్నాడు. వెంటనే సోమిరెడ్డి రాజ్‌భవన్‌కు ఫోన్ చేసాడు. గవర్నర్ ఉన్నారా అని అడిగాడు. అవతల వాళ్లు ఏదో చెప్పాక సోమిరెడ్డి ఫోన్ పెట్టేసి, సార్, గవర్నర్ రాజ్‌భవన్‌లో లేరంట, తిరుమలకు వెళ్లారంట, అక్కడ నుండి తిరుచానూరు, కాణిపాకం, విజయవాడ కనకదుర్గమ్మను సందర్శించి తర్వాత శ్రీశైల మల్లన్న వద్దకు వెళతారంట, ఆ తర్వాత అన్నవరం సత్యన్నను, సింహాద్రి అప్పన్నను దర్శించుకుంటారంటా. ఈలోపు పుష్కరాలు వస్తాయి కాబట్టి ఒకటేసారి అవి కూడా చూసుకుని హైదరాబాద్ వస్తారట... ఆయన ఇవన్నీ చూసి తిరిగి రావడానికి ఓ 20రోజులు పట్టొచ్చంటున్నారని చెప్పాడు. అంతా విన్న చంద్రబాబు... ఈ రాష్ట్రంలో పుట్టిన నేనే ఇన్ని టెంపుల్స్ తిరగలేదు. ఈ మహానుభావుడు ఒక్క గుడిని కూడా వదలకుండా అన్నీ తిరిగేసాడు. ఇక ఇప్పుడు ఏం చేద్దామన్నాడు. అశోక్ గజపతిరాజు వుండి... సార్... ఆ కేసీఆర్ మరీ మూర్ఖంగా వున్నాడు, మీకు వెంటనే నోటీసులు ఇవ్వాలనే పట్టుదలతో వున్నాడు. ఇక్కడుంటే మనకూ నోటీసులు తప్పవు, ఆ తర్వాత ప్రాసెస్‌ను తప్పించుకోలేము. మీ స్థానంలో ఇంకొక పన్నీరు సెల్వంను వెదుక్కోవాల్సి వస్తుందన్నాడు. 'పన్నీర్ సెల్వం' పేరు వినగానే అక్కడున్న నాయకులంతా సార్, ఆ పన్నీర్‌సెల్వంను మించిన విధేయత చూపిస్తా, నన్ను గుర్తుపెట్టుకోమంటే నన్ను గుర్తుపెట్టుకోండని అడగసాగారు. చంద్రబాబు కోపంగా... మీరు పన్నీరు సెల్వంలు కాదు, అవకాశ మిస్తే నా జుట్టులో దూరిపోతారు. మీ తెలివితేటలు నాకు తెలియవా? నేను హైదరాబాద్‌లో ఉంటేనే కదా నోటీసులు అందుకునేది, ఇక్కడ ఉండకపోతే ఏ సమస్యా ఉండదు కదా... సమస్య చల్లారేదాకా మనమూ ఏపిలోనే ఉందాం. విజయనగరం నుండి అనంతపురం దాకా 13జిల్లాలున్నాయి. జిల్లాకో రెండు రోజుల లెక్కన తిరుగుదాం... నెలలో 26రోజులు అలా పోతాయి. నాలుగురోజులు సింగపూర్ స్టైల్ రాజధాని అమరావతిలో ఉందాం... నెలరోజులు ఆడికి సరిపోతుంది. ఆంధ్రాలో వుంటే మన జోలికి వచ్చే వాళ్లే ఉండరు. అయినా హైదరాబాద్‌ను వదిలి నెలరోజులు బయట గడపాలంటే పుట్టింటిని వదిలిపోతున్నట్లుగా వుందంటూ అప్పుడే లగేజీ సర్దుకుని ఏపికి బయల్దేరాడు.

★★★★★

అది తెలంగాణ భవన్. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు నాయని నర్సింహారెడ్డి, హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, కేటీఆర్, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాసయాదవ్‌లు వున్నారు. అప్పుడే ఇంటలిజన్స్ ఐజి శివధర్‌రెడ్డి అక్కడకు వచ్చాడు. సార్, చంద్రబాబు గారు హైదరాబాద్‌ను వదిలి ఆంధ్రాకు పోతున్నట్లు తెలిసింది. మీరు అనుమతిస్తే వెంటనే ఆయనకు నోటీసులు ఇస్తామన్నాడు. అప్పుడు కేసీఆర్ పెద్దగా నవ్వి... చంద్రబాబును నేను పెద్దమేధావి అనుకున్నాను గాని, ఆయనకు కూడా అంతపెద్ద తెలివితేటలు లేవు. ఈ దేశంలో పార్లమెంట్‌పై దాడి వంటి కేసులు తెమిలేసరికే దశాబ్దాలు దాటుతున్నాయి. ఆఫ్ట్రాల్ ఈ కేసెంత. మనం చంద్రబాబుకు నోటీసులు ఇవ్వడం, ఆయన రిప్లయ్ ఇవ్వడం రొటీన్ ప్రాసెస్‌తో టెంపో తగ్గిపోతుంది. నోటీసులు ఇస్తామనాలేగాని ఇవ్వకూడదు. కేసులు, నోటీసులు అస్త్రం చేతిలో పెట్టుకుని చంద్రబాబును కంట్రోల్ చేస్తుండాలి. అతను హైదరాబాద్ రావాలనుకున్నప్పుడల్లా మనం ఈ నోటీసుల అంశాన్ని లేవనెత్తుతుండాలి. అప్పుడు అతను భయపడి అక్కడే ఉంటాడు. హైదరాబాద్ నుండి చంద్రబాబును తరిమేయాలన్నదే నా టార్గెట్ గాని ఆయనను అరెస్ట్ చేయించడం కాదని, అప్పటికే రాత్రి 8గంటలు కావడంతో ఇంటికెళ్లడానికి లేచాడు.



# కావలి కబుర్లు



## కావలికి దారేది...?

విజయవాడ నుండి చెన్నై వెళ్ళే జాతీయ రహదారిని 6లైన్ల రహదారిగా విస్తరిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాన పట్టణాలకు వెళ్ళే మార్గంలో అండర్‌పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసి ఆ ఊరికి వెళ్ళే సూచిక బోర్డును ముందే అమరుస్తున్నారు. అయితే విజయవాడ నుండి నెల్లూరు వైపుకి వచ్చేటప్పుడు కావలి ఎప్పుడొస్తుందో అర్థం కావడం లేదు. తెట్టు దాటగానే కావలి రావాలి కానీ క్రొత్తగా ఏర్పాటు చేసిన అండర్‌పాస్ కారణంగా కావలికి వెళ్ళే దారే కనపడడం లేదు. పట్టపగలే వాహనదారులు కావలికి దారిని కనుక్కునే పరిస్థితే లేదు. ఇక రాత్రి వేళల్లో అయితే కావలిని వెతుక్కుంటూ నెల్లూరుకు చేరిపోవాల్సిందే. ఇప్పటికైనా జాతీయ రహదారుల శాఖ స్పందించి కావలి ఊరికి దారిని సూచిస్తే బాగుంటుంది. బహుశా ఈ కాంట్రాక్టర్‌కి కావలిపై కక్ష వున్నట్లుంది. చిన్నచిన్న ఊర్లకు సైతం సూచిక బోర్డులను అమర్చి అతిపెద్ద పట్టణంగా పేరున్న "కావలి"ని పట్టించుకోకపోవడం చూస్తే ఆశ్చర్యమేస్తోంది.

### జన్మభూమి కమిటీలతో
## కొన్ని వార్డులకే త్రాగునీరు



జన్మభూమి కమిటీల పేరుతో పట్టణంలో కొన్ని వార్డులకే త్రాగునీరు సరఫరా చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కనుమర్లపూడి వెంకటనారాయణ ప్రశ్నించారు. మార్చి నెల చివరన పెట్టాల్సిన బడ్జెట్ సమావేశం జూన్ నెల చివరిరోజు నిర్వహించడమేమిటని నిలదీశారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛైర్‌పర్సన్‌గా అలేఖ్యకు అర్హత లేదని సుప్రీంకోర్టు సూచించిందన్నారు. అలాంటప్పుడు మార్చి నెలలో ముందస్తు ఆదాయ, వ్యయాలపై ఎలా ఆమోదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా అధికార ప్రతినిధి పి.కామరాజు, జిల్లా కార్యదర్శి ప్రసన్నాంజనేయులు, వైసిపి సీనియర్ నాయకులు అనుమాలశెట్టి శివ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నేను వేలిముద్ర ఛైర్మెన్‌ను కాదు

### ఇన్‌ఛార్జి ఛైర్మెన్ భరత్‌కుమార్



కావలి పట్టణ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో 2015-16 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం మంగళవారం ఇన్‌ఛార్జి ఛైర్మెన్ గుండ్లపల్లి భరత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అధికార తెదేపా వార్డు ప్రజాప్రతినిధులు సమావేశ మందిరంలోకి రాగా అనంతరం వైసిపి వార్డు ప్రజాప్రతినిధులు వచ్చారు. సమావేశం ప్రారంభ సమయంలోనే మున్సిపల్ ప్రతిపక్ష నేత కనుమర్లపూడి వెంకటనారాయణ లేచి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా అప్పటికే పదవిలో లేని పోతుగంటి అలేఖ్య మార్చి 20వ తేదీన ఏ విధంగా ముందస్తు ఆదాయ, వ్యయాలకు ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. ముందస్తు ఆమోదానికి ర్యాటిఫికేషన్ నిర్ణీత సమయంలో చేయాల్సి వుండగా అది దాటి 10రోజులు అయ్యాక అది చెల్లదని, దీనికి ప్రస్తుతం సమావేశం నిర్వహిస్తున్న మీరు వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో భరత్‌కుమార్ స్పందిస్తూ అప్పటి కమిషనర్ భానుప్రతాప్ చేసిన తప్పు వల్ల ముందస్తు బడ్జెట్ ఆమోదం జరిగిందని, ఆ బడ్జెట్‌ను తాము కూడా ఖండించామన్నారు. అనంతరం ఒకటో వార్డు ప్రజాప్రతినిధి పి.రజిని మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీ అమృత పథకానికి ఎంపికైందని, పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టణాభివృద్ధికి కృషి చేయాల్సిందిపోయి కుర్చీల కోసం కొట్టుకోవడం తగదన్నారు. బడ్జెట్‌లోని అంశాలను ఆమోదిస్తున్నట్లు తెలిపారు. వెంటనే అధికారపార్టీ కౌన్సిలర్లు మద్దతు తెలిపి బయటకు వెళ్ళిపోయారు. వెంటనే ఛైర్మెన్ భరత్‌కుమార్ కలుగజేసుకుని వారిని కూర్చోవాలని సూచించారు. అయినా టిడిపి కౌన్సిలర్లు వినకపోవడంతో భరత్‌కుమార్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ... నేను వేలిముద్ర ఛైర్మెన్‌ను కాదు, మీరు చెప్పినట్లు వినడానికి అన్నారు. బడ్జెట్‌లోని అంశాలను పూర్తిగా చదవకుండానే ఎలా వెళ్ళిపోతారని, దానిని ఎలా ఆమోదింపజేయాలని నిలదీశారు. బడ్జెట్‌పై పూర్తి చర్చ జరగాలని అంతమేర సభ్యులందరూ కూర్చోవాలని కోరారు. టిడిపి కౌన్సిలర్లు వినకపోవడంతో 5నిమిషాలు సమావేశాన్ని వాయిదా వేశారు.



ఈ సమయంలో ప్రక్కరూమ్‌లో ఉన్న టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అమరా వెంకటసుబ్బరాయుడు గుప్తాలు భరత్ కుమార్‌తో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా మాజీఎమ్మెల్యే బీదా మస్తాన్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సూచనల మేరకు తిరిగి సమావేశాన్ని ప్రారంభించారు. వైసిపి సభ్యులు గత 3నెలల నుండి సమావేశం నిర్వహించకుండా ఇప్పుడు హడావిడి చేస్తున్నారని, మరలా ఎప్పుడు సమావేశం నిర్వహిస్తారో తెలియదని వ్యంగ్యంగా మాట్లాడడంతో భరత్‌కుమార్ దానికి బదులిస్తూ ఇకపై మున్సిపల్ సమావేశం ప్రతి నెలా జరుగుతుందని, ఒకవేళ అలా జరగకపోతే వైస్‌ఛైర్మెన్ పదవికి రాజీనామా చేస్తానన్నారు. సమావేశాలు జరిపేది పట్టణ ప్రజల సమస్యలను తీర్చేందుకని గుర్తు చేసారు. ప్రస్తుతం పట్టణంలో చిన్న సమస్య పరిష్కరించాలన్నా వీలుపడని పరిస్థితి అన్నారు. అయిప్పటికీ వైసిపి కౌన్సిలర్లు యధావిధిగా ప్రస్తుత బడ్జెట్ చెల్లదని, మీరు తయారు చేసిన బడ్జెట్‌ను పెడితే మేము ఒప్పుకుంటామనడంతో మళ్లీ సభలో గందరగోళం నెలకొంది. గందరగోళాల మధ్య గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణ అభివృద్ధికి 22కోట్లు బడ్జెట్‌ను ఆమోదింపజేసి సమావేశాన్ని ముగించారు.

***బడ్జెట్‌పై వైకాపా అభ్యంతరం:*** మున్సిపల్ బడ్జెట్ సమావేశంపై వైకాపా వార్డు ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈమేరకు అభ్యంతర లేఖను మున్సిపల్ ఇన్‌ఛార్జి ఛైర్మెన్ జి.భరత్‌కుమార్, అధికారులకు అందజేశారు. పత్రాన్ని అందుకున్నట్లు సంతకం చేయాలని కోరడంతో సత్యనారాయణ తిరస్కరించారు. తపాలా ద్వారా వస్తే స్వీకరిస్తానని తెలుపడంతో సమావేశంలో పాల్గొన్నది మీరని, మేము తెలిపిన అభ్యంతరాన్ని జిల్లా పరిపాలనా యంత్రాంగానికి పంపాల్సిన బాధ్యత మీదేనని సూచించారు.

## కలెక్టరేట్ ఉద్యోగి మోసావతారం

తాను డిప్యూటీ కలెక్టర్‌నని టాస్క్‌ఫోర్స్ అధికారిగా తనిఖీకి వచ్చానంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది వద్ద లంచం డిమాండ్ చేసి జిల్లా కలెక్టరేట్‌లో టైపిస్టుగా పనిచేస్తున్న మొగరాల ప్రసాద్ అనే చిరుఉద్యోగి జలదంకి పోలీసులకు దొరికిపోయాడు. ఇటీవల ప్రసాద్ జలదంకి మండలం చిన్నసముద్రం పిహెచ్‌సికి వెళ్లాడు. తాను కలెక్టర్ నియమించిన టాస్క్‌ఫోర్స్ అధికారినంటూ అక్కడి సిబ్బందిని హడలెత్తించాడు. అక్కడున్న ఓ ఉద్యోగి మాత్రం ఇతనిని కలెక్టరేట్‌లో ఉద్యోగిగా గుర్తించి వెంటనే ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే గత నెల 14న జలదంకి మండలం గట్టుపల్లి వైద్య సిబ్బందిని కూడా ప్రసాద్ ఈ విధంగానే బెదిరించాడు. ఈ ఫిర్యాదులపై స్పందించిన జలదంకి పోలీసులు రంగంలోకి దిగి అతనిని, అతనికి సహకరించిన ఉదయగిరి ట్రెజరీలో పనిచేసే కిషోర్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. వీరి గ్యాంగ్‌లో వున్న ప్రభాకర్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు.

## నట్టువాడ వెంగమాంబ దేవస్థానం హుండీ లెక్కింపు

దుత్తలూరు మండలం నట్టువాడలోని వెంగమాంబ దేవస్థానంలో గతనెల 26వతేదీ దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండీల లెక్కింపు జరిగింది. వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత 12వ తేదీ నుండి 26వ తేదీ వరకు హుండీలలో భక్తులు వేసిన కానుకలు లెక్కించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొత్తం దేవస్థానానికి రూ.10,33,432 ఆదాయం వచ్చిందని తెలియజేశారు. కానుకల ద్వారా రూ.3,66,465, టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.3,46,265, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.1,85,670, అన్నదానానికి విరాళాల ద్వారా రూ.1,35,032 కలిపి 10లక్షల 33వేలు వచ్చిందన్నారు. హుండీ ద్వారా వచ్చిన నగదును స్థానిక నట్టువాడ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో జమ చేశామన్నారు. నట్టువాడ సర్పంచ్ మేకపాటి మాలకొండ్రాయుడు, భారతీయ జనతాపార్టీ మండల ప్రధానకార్యదర్శి మేకపాటి మాల్యాద్రి, నట్టువాడ మాజీసర్పంచ్ మాదాల తిమ్మయ్య, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## పింఛనుదారులకు నూతన పిఆర్‌సి



కావలి ఉపఖజానా కార్యాలయ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులకు జూన్ నెల పింఛనును నూతన పిఆర్‌సి ప్రకారం చెల్లించడం జరుగుతుందని కావలి సహాయ ఖజానా అధికారి వి.వి.రమణారావు తెలిపారు. ఈ నెల పింఛనుతో పాటు ఏప్రిల్, మే నెలల బకాయిలు కూడా చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 223 జిఓ ప్రకారం 1998కి ముందు పింఛనుదారులకు కూడా మొదటి విడత బకాయిలు చెల్లించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఖజానా కార్యాలయ సిబ్బంది చొరవతో పనిచేసి సకాలంలో పిఆర్‌సి అమలు చేసినందుకు నూతనంగా ఎన్నికైన పింఛనుదారుల సంఘం నాయకులు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# నిఘాకళ్ళతో వ్యాపారులకు భద్రత

**- ఎస్పీ గజరావ్ భూపాల్**




వ్యాపారులు భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వ్యాపారాలను సురక్షితంగా నిర్వహించుకునే అవకాశం వుందని జిల్లా ఎస్పీ గజరావు భూపాల్ బంగారు వ్యాపారులకు సూచించారు. మంగళవారం నెల్లూరులోని ఓ హోటల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ దొంగతనాలు జరిగిన అనంతరం తీసుకునే జాగ్రత్తల కన్నా ముందస్తుగా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రణాళికతో జరుగుతున్న దొంగతనాలను అరికట్టే విషయంలో పోలీసుల కన్నా వ్యాపారుల పైన కీలకమైన బాధ్యత ఉందన్నారు. బంగారం వ్యాపారాలు ప్రధానంగా జరిగే వీధులతోపాటు ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ఖర్చుపెట్టేది చోరీలు జరిగినపుడు కలిగే నష్టంతో పోలిస్తే చాలా తక్కువ అన్నారు. దుకాణాలలో బంగారాన్ని ఉంచే బీరువాలను పటిష్టంగా ఉంచుకోవాలన్నారు. ఈమధ్య కాలంలో లైన్ వ్యాపారాల కోసం భారీగా బంగారు ఆభరణాలు ఇతర ప్రాంతాలకు తీసుకొని వెళ్లేవారు అవసరమైన సాంకేతిక పరమైన భద్రతను చేపట్టాలన్నారు. అవసరమైతే బృందంగా ప్రత్యేకమైన వాహనంలో ఎస్కార్టుతో వ్యాపారాల నిర్వహణకు వెళ్లే విషయంపై దృష్టిసారించాలన్నారు. ఇలాంటి సందర్భాలలో అవసరమైన పోలీసు రక్షణను ఇచ్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. రక్షణ విషయంలో పోలీసులదే బాధ్యత అనేది సరికాదని, సంబంధిత వ్యాపారులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.


ఈ సదస్సులో వాణిజ్యపన్నుల శాఖ సహాయ కమీషనర్ నాగజ్యోతి, అదనపు ఎస్పీ రెడ్డి గంగాధరరావు, డిఎస్పీ జయరామ సుబ్బారెడ్డి, నగర డిఎస్పీ మగ్బూల్, గూడురు డిఎస్పీ రాఘవరావు ఏఆర్ డిఎస్పీ చెంచురెడ్డి, ఎస్సైలు, బంగారు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆదిశంకర'లో బాలాజీ కళాశాల విలీనం

ఆదిశంకర విద్యాసంస్థల గ్రూప్‌లో కోవూరు మండలం రామన్నపాలెం వద్దనున్న బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల విలీనమైనట్లు ఆదిశంకర విద్యాసంస్థల ఛైర్మెన్ వంకి పెంచలయ్య పేర్కొన్నారు. బుధవారం ఓ హోటల్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అంచలంచలుగా ఎదుగుతున్న తమ విద్యాసంస్థల గ్రూప్‌లో ఇంజనీరింగ్ విద్యను మరింత పటిష్ఠం చేసేందుకు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలను తమ సంస్థలో విలీనం చేసేందుకు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ ఉడతా కృష్ణయ్య కోరారన్నారు. ఈ విషయంపై తాము కూడా కొంత ఆలోచన చేసి గ్రామీణ విద్యార్థులకు మరింత సాంకేతిక విద్యను అందించేందుకు సన్నద్ధమయ్యామన్నారు. ప్రస్తుతం విద్యావ్యవస్థ కొంత అస్తవ్యస్తంగా మారినా తాము విలువలను పాటిస్తూ నిబంధనలకు అనుగుణంగా విద్యాప్రమాణాలు పాటిస్తున్నట్లు తెలిపారు. తమ సిబ్బంది సహకారంతో గడచిన 8ఏళ్లుగా జెఎన్‌టియులో అనేక అవార్డులు సాధించామన్నారు. 2014లో దిబెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల అవార్డు తమకెంతో బాధ్యతలను పెంచిందన్నారు. ఇదే స్ఫూర్తితో తమ విద్యాసంస్థలో విలీనమైన కొత్త కళాశాలలో కూడా రికార్డులు సృష్టిస్తామన్నారు.

ఈ సమావేశంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ ఉడతా కృష్ణయ్య, ఆదిశంకర అడ్వైజర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.జగదీష్, ఆదిశంకర విద్యాసంస్థల కోశాధికారి వంకి అనూష, బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ మునిస్వామి పాల్గొన్నారు.

# అధిక ఆషాడంలో సత్యనారాయణస్వామి వ్రతాలు



అధిక ఆషాడంలో మాసశుక్ల పౌర్ణమి సందర్భంగా నెల్లూరు సంతపేట బ్రాహ్మణవీధిలోని వ్యాసరాజ మఠం (సత్యనారాయణ స్వామి ఆలయం)లో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగనున్నట్లు వ్యాసరాజ మఠం మేనేజర్ రవీంద్రబాబు తెలిపారు.

ఈనెల 9నుండి 14వతేదీ వరకు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు తత్వవాద సంపాదకులు,సుధా పండితులు నాగేంద్ర ప్రసాదాచార్‌చే పురాణ ప్రవచనాలు జరుగుతాయన్నారు.

# నెల్లూరు కవులకు సన్మానం



హైదరాబాద్ రవీంద్రభారతిలో గత నెల 28న వైకల్యవాద సాహిత్య సంకలనం 'నన్ను మాట్లాడనివ్వండి' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా॥ ఎల్లూరి శివారెడ్డి, విశిష్ఠ అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సంకలనంలో నెల్లూరు కవులు డా॥ జయప్రద, గోవిందరాజు సుభద్రాదేవి మోపూరు పెంచల నరసింహం, గుండాల నరేంద్రబాబు, ఇంద్రగంటి మధుసూదన్‌రావు, అవ్వారు శ్రీధర్‌బాబు, దేవరాయపల్లె ప్రసూనా శరత్‌ల కవితలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా కవులను ముఖ్యఅతిథులు సత్కరించారు.

# పినాకిని జాతీయ వైద్యుల దినోత్సవం



పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, రత్నమ్మ ఛారిటబుల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్‌లోని యస్‌వీఆర్ హైస్కూల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైద్యులు పేదలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.భవానీ నాగేంద్ర ప్రసాద్, కె.మురళీమోహన్‌రాజు, అందె శ్రీనివాసులు, ఇవియస్ నాయుడు, సన్నేసాహెబ్, రమేష్‌బాబు, బివి నరసింహం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జయచంద్ర, డాక్టర్ మంజులను సత్కరించారు.

# నాయకుడు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను కట్టుబట్టలతో కాదు, కట్టుకున్న బట్టలను కూడా ఊడదీసి రోడ్డు మీద వదిలేసారు. ఈ కిరాతక విభజన వల్ల దేశంలో తెలంగాణ అత్యంత ధనిక రాష్ట్రం కాగా, ఆంధ్రప్రదేశ్ ఈశాన్య రాష్ట్రాల సరసన పేద రాష్ట్రంగా నిలిచింది. విభజన అనంతరం 2014లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. విభజనతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కష్టాల్లో పడిపోయింది. ఈ సమయంలో అనుభవం లేని జగన్ కంటే అనుభవమున్న చంద్రబాబు అయితేనే ఆంధ్రప్రదేశ్ కోలుకుంటుందని జనం భావించారు. ఇంకా పలు కారణాలతో ఆ ఎన్నికల్లో చంద్రబాబుకు ఓట్లేసారు.

చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కళ్లెంలేని గుర్రంలా పరుగులు తీస్తుందని, తెలంగాణ సీఎం కేసీఆర్ తాగి పడుకుంటాడని, ఆ రాష్ట్రం అభివృద్ధి పరంగా వెనుకబడిపోతుందని, పోరాడి తెలంగాణ తెచ్చుకున్నందుకు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటారని రాజకీయ విశ్లేషకులు భావించారు. ఆంధ్రను అభివృద్ధి చేయాలన్న పంతం, తెలంగాణవాదులకు బుద్ధి చెప్పాలన్న కసి చంద్రబాబులో ఉందుంటే ఆ విధంగా చేసి వుండొచ్చు కూడా! హైదరాబాద్‌లో వున్న ఆంధ్రా పారిశ్రామికవేత్తలను చైతన్యపరచి ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టే దిశగా ప్రోత్సహించి ఉండొచ్చు. హైదరాబాద్ సినిమా ఇండస్ట్రీ 99శాతం ఆంధ్రావాళ్లదే! సినీ ఇండస్ట్రీని కూడా వైజాగ్‌కో, నెల్లూరుకో తరలించే ప్రయత్నాలు మొదలుపెట్టి ఉండొచ్చు. చౌకగా భూములు లభించే ప్రకాశం, నెల్లూరుజిల్లాల్లో రాజధానిని పెట్టి పారిశ్రామిక, వ్యాపారవేత్తలందరినీ ఇక్కడకు రప్పించి ఉండొచ్చు. కానీ అలాంటి ప్రయత్నాలేవీ ప్రభుత్వం వైపు నుండి జరగలేదు. చంద్రబాబు ఆంధ్రా కంటే కూడా తెలంగాణ మీదే ఎక్కువ శ్రద్ధ చూపసాగాడు. తెలంగాణ ఎమ్మెల్సీ సీటు కోసం ఆయన చేసిన ప్రయత్నమే తెలంగాణపై ఆయనకున్న మోజుకు అద్దం పడుతుంది. ఆయన రెండుకళ్ల సిద్ధాంతం రాష్ట్రానికి చేటవుతుంది. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దామన్న కసే ఆయనలో కనిపించడం లేదు. ముఖ్యంగా కష్టాల్లో వున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరంగా ముందుకు కదలాలంటే ప్రాంతీయ అభివృద్ధి నినాదం తప్పనిసరి. హైదరాబాద్‌లో ఆస్తులున్న చంద్రబాబు, వైకాపా అధినేత వై.యస్. జగన్మోహన్‌రెడ్డిలు ఇద్దరు కూడా రెండు కళ్లు, రెండు పడవల ప్రయాణం సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న వారే! ఇప్పుడు ఆంధ్రాలో కూడా టీఆర్ఎస్, డిఎంకె, శివసేన వంటి పార్టీల్లాగా ప్రాంతీయ అభివృద్ధి వాదాన్ని బలంగా వినిపించే కొత్త పార్టీ పుట్టుకు రావాలి. కేసీఆర్ లాగా, కరుణానిధి లాగా, ఒక ధాకరే లాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించి, పరితపించి, ప్రయత్నించి పోరాటం సాగించే కొత్త లీడర్ కావాలి. ఓ పక్క ఆంధ్రాలో పార్టీలను నడుపుతూ ఇంకో పక్క హైదరాబాద్‌లో ఆస్తులను గురించి ఆలోచించే పార్టీలతో, నాయకులతో ఆంధ్రప్రదేశ్‌కు నష్టం తప్ప లాభం లేదు.

# ఈ తిక్కకు లెక్కేంటి?

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీకి, రాష్ట్రంలో తెలుగుదేశంకు మద్దతిచ్చాడు. రాష్ట్రంలో తెలుగుదేశం గెలుపులో పవన్ ప్రభావం కూడా కొంతుందన్నది వాస్తవం. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేంద్రాన్ని, రాష్ట్రంలో ప్రజలకు అన్యాయం జరిగితే చంద్రబాబును ప్రశ్నిస్తానని ఆయన ఆరోజే చెప్పాడు.

ఈరోజు కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన హామీ అయిన ప్రత్యేక హోదానే విస్మరించింది. పవన్ ఇంతవరకు కేంద్రాన్ని నిలదీయలేదు. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరడం లేదు. సరికదా పచ్చటి పొలాలను నాశనం చేస్తూ రాజధానిని కడతానంటున్నాడు. గతంలో రాజధాని భూముల్లో పవన్ కల్యాణ్ పర్యటించి అక్కడి రైతుల గోడు విన్నాడు కూడా! అంతేకాదు, బలవంతంగా రైతుల నుండి భూములు లాక్కుంటే వారి తరఫున పోరాడుతానని, నిరాహారదీక్షకు కూడా కూర్చుంటానని హెచ్చరించాడు. ఆ తర్వాత ప్రభుత్వమేమో భూములు లాక్కునే ప్రక్రియను కొనసాగిస్తూనే వుంది. ప్రశ్నిస్తానన్న పవన్ మాత్రం పత్తా లేకుండా పోయాడు. ఈ విషయాలలో పవన్ ఒకరకంగా నవ్వులపాలయ్యాడని చెప్పొచ్చు.

తాజాగా తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల 'ఓటు-నోటు' సంఘటనలో ఆయన స్పందన చిత్రాతిచిత్రంగా వుంది. 'ఓటు-నోటు' విషయంలో చంద్రబాబు వైఖరిని వ్యతిరేకించడమో లేక మొండిగా సమర్ధించడమో చేసుండాలి. అలా కాకుండా 'ఓటు-నోటు' కేసుకు దక్షిణాఫ్రికా జాతుల సమస్యతో ముడిపెట్టి, దానికి నెల్సన్ మండేలాతో లింకు కలిపి మాట్లాడాడు. దీనికి దానికి లింకేంటో అర్ధంకాక పవన్ అభిమానులు సైతం తలలు బాదుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి 'ప్రజారాజ్యం' పార్టీని పెట్టి, ఒక ఎలక్షన్‌లోనన్నా పోటీ చేసి 18మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని కనీసం రెండేళ్లన్నా పార్టీని నడిపాడు. ఆయన కేంద్రమంత్రన్నా అయ్యాడు. పవన్ కల్యాణ్ అంతదూరం కూడా పోకుండానే తన ఇమేజ్‌ను కోల్పోయాడు. నాకు కొంచెం తిక్కుంది అనే డైలాగ్‌ను సార్ధకత చేసుకుంటున్నాడు.

# నీరుగారినట్లేనా?

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించడం తెలిసిందే! దానిపై కూడా లోతుగా దర్యాప్తు జరుగుతోంది. ట్యాపింగ్ నిజమైతే కేసీఆర్‌కు తలనొప్పి తప్పదు. తెలంగాణ ప్రభుత్వం నిజంగా ట్యాపింగ్‌కు పాల్పడి వుంటే కేంద్రమే కేసీఆర్ కొమ్ములు వంచుతుంది. తెలంగాణ వైపు నుండి ఏ తప్పు లేకపోతే చట్టపరంగా చంద్రబాబుకు చిక్కులు తప్పేవి కావు.

కానీ, ఈ కేసు విషయంలో కేసీఆర్‌లో మొదట్లో వున్న కసి, ఊపు ఇప్పుడు కనిపించడం లేదు. ఎక్కడో ఆయన కూడా మెత్తబడబట్టే ఈ కేసు నీరుగారిపోతున్నట్లుగా తెలుస్తోంది.

# ధీటుగా ఎమ్మెల్సీలు

(5వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచిన వాకాటి నారాయణరెడ్డి ప్రస్తుతం తెలుగుదేశంలోనే చేరివున్నారు. ఈ టీంకు ఇప్పుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్రలు తోడయ్యారు. మండలిలో నెల్లూరుజిల్లా సమస్యలపై తమ వాణిని గట్టిగా వినిపించడానికి ఆస్కారముంది. ఎమ్మెల్సీలుగా తమ కొచ్చిన అవకాశాన్ని జిల్లా ప్రయోజనాల దృష్ట్యా వీళ్లు సద్వినియోగం చేసుకోవాల్సి వుంది.



జూన్ 28వ తేదీ నెల్లూరులోని మహేశ్వరి పరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన అఖిల భారత గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిస్తున్న ఆ సంఘం అధ్యక్షులు గ్రోసు గోపాలయ్య, పక్కన మురళీకృష్ణ హోటల్స్ అధినేత వీరిశెట్టి హజరత్‌బాబు మరియు సంఘం నాయకులు

# చదువుతోనే జీవితాల్లో వెలుగు

- అనన్య సామాన్యం వేమిరెడ్డి వితరణ గుణం
- 4500మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాల దానం



అన్నదానం ఆకలిని తీరుస్తుంది. రక్తదానం ప్రాణాన్ని నిలుపుతుంది. కాని విద్యాదానం నూరేళ్ల జీవితాన్ని నిలబెట్టడమే కాదు, ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది కూడా! పేదరికంలో వున్న ప్రతిభావంతులైన ఓ విద్యార్థిని చదువు వైపు నడిపించడమంటే ఈరోజుల్లో ఒక కుటుంబాన్ని ఆదుకోవడమే. ఆ రూపంలో కొన్ని వేల కుటుంబాలను ఆదుకుంటున్నాడు మానవతావాది, వితరణశీలి, విద్యావేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. పేదరికంలో వున్న వేలాదిమంది విద్యార్థుల పాలిట ఆయన చదువు దీపమై వెలుగునిస్తున్నాడు.

ఇటీవల సత్యసాయి సేవాసమితి రామ్మూర్తినగర్ ద్వారా నెల్లూరులోని నగరపాలక సంస్థ పాఠశాలలతో పాటు జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివే 4500 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఆరు చొప్పున పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ పాఠ్యపుస్తకాల చివరి పేజీ మీద వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంత వరకు చేసిన సేవా కార్యక్రమాల వివరాలను తెలియజేస్తున్న చిత్రాలను ముద్రించడం విశేషం. ఈ చిత్రాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందుతారనే ఉద్దేశ్యంతోనే సత్యసాయి సేవా సంస్థ వారు వీటిని ముద్రించారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, ఇతర వృత్తివిద్యా కోర్సులను అభ్యసించడానికి గాను 60మంది పేద విద్యార్థులకు సుమారు 5లక్షల రూపాయల నగదును చెక్కుల రూపంలో అందించారు.

చదువులు ఇప్పుడు మరీ ఖరీదయ్యాయి. పుస్తకాలు, స్టేషనరీని కొనాలన్నా వేలల్లో అవుతుంది. తల్లిదండ్రులకు భారమవుతుంది. ఈ భారాన్నంతా తాను మోస్తూ, ఎన్నో వేలమంది విద్యార్థుల తల్లిదండ్రులకు భారం తగ్గిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి 'లాయర్' అభినందనలు.

# డా॥ సి.ఆర్.రెడ్డికి మహిళా మండలి సన్మానం



వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు గూడూరులోని మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో డా॥ సిఆర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు విష్ణు వందన, వైద్యులు డా॥ సి.జనార్ధన్‌రెడ్డి, డా॥ రోహిణి, డా॥ రాజ, జీవని, లక్ష్మి, శశికళ, స్నేహ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రైవేట్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వారు, వైద్యులు సి.జనార్ధన్‌రెడ్డి, వెంకట్, చంద్రహాస్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ కన్వీనర్ మురళీ, చంద్రమోహన్, కరీముల్లా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు వైకాపాకు ఏమైంది?



**ఒకప్పుడు ఏ పార్టీ అయినా జిల్లా అధ్యక్షుడంటే ఒక గౌరవం ఉండేది. నాయకులకు కూడా ఆ పదవిని చేపట్టడం ప్రతిష్టాత్మకంగా వుండేది. అధ్యక్షుడంటే జిల్లా పార్టీకే పెద్ద. ఎన్నికల సమయంలో అధ్యక్షుడి విలువ మరింతగా పెరుగుతుండేది. అయితే ఇదంతా కూడా రాజకీయాలు నడపడానికి డబ్బులు అవసరం లేని కాలంలో సాధ్యపడింది.**

ఇప్పుడు అధ్యక్ష పదవిని తీసుకోవడమంటే తెల్లఏనుగును తెచ్చి ఇంట్లో పెట్టుకోవడమే అయ్యింది. జిల్లా అధ్యక్షుడే పార్టీని నడపాలి. పార్టీ కార్యక్రమాలకు రూపకల్పన చేయాలి. ఆరం భారం అంతా కూడా అధ్యక్షుడిదే! అయితే ఇప్పుడు ఏ చిన్న ధర్నా చేయాలన్నా ఖర్చు లక్షల్లో ఉంటుంది. ఒకప్పుడు పార్టీ తరపున కార్యక్రమం నిర్వహిస్తే కార్యకర్తలు జెండాలు పట్టుకుని స్వచ్ఛంధంగా వచ్చేవాళ్లు. ఎన్నికలప్పుడు తప్పితే ఇప్పుడు కార్యకర్తలు పెద్దగా కనిపించడం లేదు. ధర్నాలు చేయడానికి కూడా కూలీలను పిలిపించుకోవాల్సివస్తుంది. ఇక రాష్ట్ర నాయకులు జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడైతే ఖర్చు తడిసి మోపెడవుతుంటుంది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలకు 5ఏళ్ల పాటు పార్టీని నడపడం మహాకష్టమైపోతుంది.

నెల్లూరుజిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఇలాంటి కష్టమే వచ్చినట్లు కనిపిస్తోంది. 2014 ఎన్నికలలో పార్టీ అధికారంలోకి వస్తుందని వైకాపా నాయకులంతా ఆశపడ్డారు. ఆమేరకు సీట్లు తెచ్చుకున్నవాళ్లు బాగానే ఖర్చుపెట్టారు. అయితే పార్టీకి అధికారం దక్కకపోవడం నాయకులను నిరాశకు గురిచేసింది. పార్టీ కోసం దాదాపు అందరు నాయకులు అంతో ఇంతో ఖర్చు పెట్టారు. ఇక ఖర్చుపెట్టే ఆలోచన వారికి లేదు. అదీగాక ప్రతిపక్షంలో ఉంటే ఖర్చు పెట్టడానికి ఎవరికీ మనసొప్పదు. దీనివల్లనే జిల్లాలో వైకాపా కార్యాలయాన్ని నడపడం ఆర్థికంగా సమస్య అయ్యింది. పార్టీ పెట్టినప్పుడు జిల్లా పార్టీ కార్యాలయం కలెక్టర్‌బంగ్లా సమీపంలో వుండేది. మేరిగ మురళి పార్టీ జిల్లా అధ్యక్షుడయ్యాక మాగుంట లే అవుట్‌లో అన్నమయ్య సర్కిల్ రోడ్డుకు మార్చారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అధ్యక్షుడయ్యాక మాగుంట లేఅవుట్‌లోనే ఇంకో భవనానికి మార్చారు.

పేరుకు ఇది జిల్లా కార్యాలయమే అయినా ఒక్క అధ్యక్షుడు తప్పితే మిగతా నాయకులెవరూ ఇక్కడకు పెద్దగా రావడం లేదు. ఎమ్మెల్యేలకు సొంత కార్యాలయాలున్నాయి. ఎన్నికలకు ముందు జిల్లా అంతా మా పెత్తనమే ఉండాలన్న మేకపాటి సోదరులు కూడా ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఎక్కడ పార్టీ ఖర్చు తమ నెత్తిన రుద్దుతారోనని వారి భయం. పార్టీని నడపడానికి ఆర్థికంగా ఎవరి సహకారం లేకపోవడం వల్లే ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి భావించారు. అయితే జగన్ ఆయనను సముదాయించడంతో మెత్తబడ్డారు. అయితే అధ్యక్ష పదవికి రాజీనామా చేసే ఆలోచనను విరమించుకున్నా, మాగుంట లే అవుట్‌లోని కార్యాలయాన్ని మాత్రం ఖాళీ చేసారు. ఇక్కడున్న ఫర్నీచర్‌నంతా నగర ఎమ్మెల్యే కార్యాలయమైన రాజన్నభవన్‌కు తీసుకెళ్లారు. భవన యజమాని ముందుగానే ఖాళీ చేయమన్నాడని, అందుకే ఖాళీ చేస్తున్నామని వైకాపా నాయకులు చెబుతున్నా, అసలు కారణం ఆర్థిక నిర్వహణ అనే తెలుస్తోంది. అద్దె భవనాలలో పార్టీలను నడపాలంటే చిన్న పని కాదు. ఇలా నడపలేకే చిరంజీవి ప్రజారాజ్యంపార్టీని మూతేసాడు. కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపీ, సిపిఎం, సిపిఐ పార్టీలకు పాతకాలంలో కట్టిన సొంత కార్యాలయాలున్నాయి కాబట్టి సరిపోతోంది. లేకపోతే అద్దెకొంపల్లో పార్టీని నడపాలంటే వాళ్లకీ చుక్కలు కనిపించేవి.


## సాన పడతామండీ.. సాన...

పక్క ఫోటోలో వున్న వ్యక్తిని చూస్తుంటే బతుకుదెరువు కోసం కత్తెర్లకు పదును పెడతామండీ... అంటూ వీధివీధి తిరిగే మనిషిలా అనిపిస్తున్నాడా? ఆయనను చూస్తే నెల్లూరులో వున్న ఎవరైనా ఇట్టే గుర్తుపట్టేస్తారు ఆయనే స్టైల్ ఆఫ్ సింహపురి, మాజీ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అని. గత 20ఏళ్లుగా నెల్లూరులో సందుగొందులు తిరగడం అలవాటైన ఆయన పదవి లేదని ఇంట్లో కూర్చోలేదు. తిరిగే కాలు... తిట్టే నోరు ఊరికే ఉంటాయా? వివేకా కూడా అంతే! నెల్లూరు సందుల్లో తిరుగుతూ ఏదో ఒక పనిచేస్తూ వినోదం పండిస్తుంటాడు. మొన్న నగరంలోని 35వ డివిజన్‌లో తిరుగుతూ ఇలా దారిన వెళుతున్న సాన పట్టే వానిని ఆపి కత్తెరకు పదునుపెడుతూ అందర్నీ అలరించాడు.




ఉత్తరక్రియలు

ఆప్యాయతానురాగాలకు మారుపేరై
మంచితనం మూర్తీభవించిన మా ఇంటి దైవం
శ్రీ కాటంరెడ్డి శేషురెడ్డి గారు
తే. 24.06.2015ది స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...





కుమారుడు: కాటంరెడ్డి గోపాలకృష్ణారెడ్డి
(కెజికె కళ్యాణ మండపం)
మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ
7-7-2015వ తేదీ మంగళవారం రాత్రి శిలాప్రతిష్ఠ
8-7-2015వ తేదీ బుధవారం పెద్దకర్మ నెల్లూరు ముత్తుకూరురోడ్డు, ధనలక్ష్మీపురంలోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.


Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com